Reg No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒక అణా.

316227

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 11-1-1945 No, 233

MADANI'S Biscuits.
HIGH CLASS — NOURISHING — TASTY.
Madani's famous products—Victory Assorted Cream, Arrow Root, Dasra, Savoury, Glucose, Milco, Rexo, etc,
MADANI BISCUITS MAKES EVERY LUNCH, DINNER AND PARTY VERY PLEASANT.
Madani Biscuit factory - Kilpauk, Madras.

లూజాన్‌లో అమెరికా సేనలు దిగినవి

శత్రుసేనల నామమాత్రమగు ప్రతిఘటన

ఫిలిప్పీన్స్ విముక్తియుద్ధం ఆఖరుఘట్టం ప్రారంభమైనది

న్యూయార్కు, జనవరి 9: అమెరికన్ దళాలు పెద్ద ఎత్తున లూజాన్‌పై దిగినవని జనరల్ మెకార్థర్ కార్యాలయంనుంచి అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వార్త.

మంగళవారం ఉదయం 9-30 గంటలకు అమెరికా సైనికదళాలు ఫిలిప్పీన్స్‌లో లూజాన్ దీవిపై దిగిన వని మెకార్థర్ కార్యాలయ ప్రకటన.

మనిలాకు వైరృతిగా 120 మైళ్ళదూరంలోవున్న లింగాయన్ ఘాతంలో నాలుగుస్థావరాల్ని స్వాధీనమైనవనికూడా అధికార ప్రకటన తెలుపుచున్నది. ఈదాడి ఆకస్మికముగా జరిగింది. శత్రువుకు బాత్తిగా ఏమీ తెలీదు ఈ విషయం. ప్రతిఘటనం కేవలం నామమాత్రం. మిత్రనష్టాలు అత్యల్పం.

మిత్రసేనలు దీవిపై దిగడానికి ముందు మిత్రనౌకావిమానదళాలు చండప్రచండంగా ఫిరంగిశాల్వులు, బాంబుల ప్రయోగం సాగించినవి. జపాన్ విమానదళం మిత్రనౌకలపై దాడి సాగించినవి. కాని స్వల్పనష్టమాత్రమే కలిగింది. 79 విమానాలు, ఒక మిడ్జెట్ జలాంతర్గామి, రెండు డెస్ట్రాయర్లు కొన్ని నౌకలు శత్రువు నష్టపడినాడు.

దండయాత్రా సేనలకు జనరల్ క్రూగర్ నాయకత్వం వహించారు. లెటీలో దిగినప్పుడు ఎంతబలాన్ని ఉపయోగించారో ఇప్పుడూ అమెరికనులు అంత సైన్యాన్ని ఉపయోగించారని మెకార్థర్ కార్యాలయంనుంచి రాయిటర్ విలేఖరి తెలుపుతూ వున్నాడు.

ఈ సైనికబలాన్ని లూజాన్‌దీవికి గొనివచ్చిన కాన్వాయ్‌పై శత్రు విమానాలు దాడి జరిపినవి. మంచి పట్టుదలతోనే ఈ దాడి జరిగినది. మిత్రనౌకలపైననే ఈ దాడి కేంద్రీకరింపబడింది. శత్రు విమానాలు కొంతఫలితాన్ని సాధించినను, దండయాత్ర సన్నాహములకు, కార్యక్రమముకు ఎట్టి అంతరాయమూ కలుగలేదు.

మిత్రసేనలు లింగాయన్ గల్ఫ్‌కు తూర్పు దక్షిణ భాగాల్లో దాగి దీనిలో పలకు పురోగమిస్తున్నవి. మిత్రసేనలు ఎంతదూరం లోపలికి చొచ్చుకుపోయిందీ తెలియక పోయినా శత్రుప్రతిఘటనగణనీయంగా లేదని తెలుస్తూవుంది.

మకార్థర్ కార్యాలయ ప్రకటన

లూజాన్‌లో అమెరికాసేనలు దిగిన వృత్తాంతమును ప్రకటించుచో జనరల్ మెకార్థర్ కార్యాలయంనుండి ఈ ప్రకటన వెలువడింది. "మనసేనలు లూజాన్‌లో దిగినవి. లింగాయన్ ఘాతంలో నాలుగు స్థానాలను మనసేనలు ఆక్రమించాయి.

మనసేనలు ఇప్పుడు శత్రువుకు వెనుక భాగంలో వున్నాయి. ఫిలిప్పీన్సులోని శత్రువుకు సప్లయిమార్గాలకు అంతరాయం కలిగింది. కనుక లూజాన్‌లో శత్రువు ప్రస్తుతం నిలవఉన్న సరుకుమీద ఆధారపడే ఎన్నాళ్ళయినా యుద్ధం చేయాలి.

దొడ్డిదారికి ఘడియపడింది. ఫిలిప్పీన్ విముక్తికి ఆఖరియుద్ధం ప్రారంభమైంది. నెర్వతి పసిఫిక్‌పై పూర్తి ఆధిపత్యం త్వరలోనే లభించవచ్చు. జనరల్ మెకార్థర్ రణరంగంలో వుండి స్వయంగా వ్యూహం ఆచరణలో పెడుతున్నారు."

గత శుక్రవారం నుంచీ మిత్రవిమానాలు లూజాన్‌పై గావించిన దాడిఫలితంగా 626 శత్రువిమానాలు ధ్వంసం చేయబడినవనీ, 342 నావలు ముంచబడినవనీ అడ్మిరల్ నిమిట్జ్ ప్రకటిస్తున్నాడు.

అడ్మిరలు నిమిజ్ మాకార్థరు సమావేశం

అమోకను పసిఫిక్కు సేనాధిపతి అడ్మిరలు నిమిజ్ గారున్నూ, నైరృతి పసిఫిక్కు మిత్రసేనల సేనాపతియగు మాకార్థరుగారున్నూ డిసెంబరు ఆఖరు వారంలో పిలిప్పయిను దీవులలో సమావేశమైనారని అధికారరీత్యా అమెరికా ప్రభుత్వం ప్రకటిస్తున్నది.

సాలోమను దీవులలోను, న్యూ బ్రిటను దీవిలోను బ్రిటిషు న్యూగినీ దీవిలోను ఉన్న అమెరికనుసేనల స్థానే ఆస్ట్రేలియా సేనలు చేరినవి. అచటి అమెరికను సేనలు ఇతర యుద్ధరంగాలకు పోవుటకు అవకాశము కలుగకనేనవి. సాలోమను దీవులలోను న్యూగినీ దీవిలోను జపానువారితో ఆస్ట్రేలియనుసేనలు అవసరమైనచోట్ల సంఘర్షించి పోరాడుచున్నవి

టోకియోపై దాడి

న్యూయార్క్, జనవరి 9: టోకియో పారిశ్రామిక కేంద్రములపై అమెరికా విమానాలు పెద్దఎత్తున దాడి గావించినటు స్వాధీనాన్ని బాంబర్ కమాండ్ కార్యాలయంవారు ప్రకటించుచున్నారు.

నేడు టోకియోపై దాడిచేసిన అమెరికన్ విమానాలు నేలుడు బాంబులను వేసినవని జపాన్ వార్తాసంస్థ తెలియచేసింది. ఈదఫా అమెరికన్ విమానాలు క్రొత్తపద్ధతులను ప్రయోగించినవట. కొద్దిమంది మిగా చేరి పలుప్రాంతాల దాడి చేసినవి.

డిసెంబరు నెలలో సబ్మెరైనుల పీడ

లండన్, జనవరి 9: డిసెంబరునెలలో శత్రుసబ్మెరైనుల విహారాన్ని గురించి ప్రెసిడెంటు రూజ్వెల్టు, ప్రధాని చర్చిల్ ఉభయులు కలసి చేసిన ఒకప్రకటన ఇలా తెలియజేస్తున్నది.

"1944, ఆఖరుమాసంలో జర్మన్ సబ్మెరైనుల సంరంభం తిరిగి ఎక్కువైంది. యూరప్‌ఖండ యుద్ధం ఇప్పుడప్పుడే సమాప్తంకాదనుకోడానికి ఇది ఒక నిదర్శనం. మిత్రరాజ్యవ్యాపారనౌకలు ఎక్కువగా నష్టపడినట్లు అధికారప్రకటనలు తెలియజేస్తున్నవి. ఇందుకు శత్రు సబ్మెరైనులే కారణం.

జర్మన్ సబ్మెరైనుల పీడ తిరిగి చెలరేగినప్పటికి ప్రపంచంలో వివిధయుద్ధరంగాలకు మిత్రసరఫరాలు సవ్యంగా, సక్రమంగా చేరుతునే వున్నవి. విశాలమైన అట్లాంటిక్ మహాసముద్రంలో శత్రుసబ్మెరైనులు ముంచుబడుతూనే వున్నవి. శత్రు ఏజెంట్లు ఇటీవల కోస్తాపై సబ్మెరైనుద్వారా దిగారని వచ్చినవార్త శత్రుసబ్మెరైనుల పీడ యథాప్రకారంవున్నదనడానికినిదర్శనం"

యుగోస్లేవియా ప్రధానితో చర్చిల్ సంభాషణలు

లండను, జనవరి 9. చర్చిల్ ఇవ్వాళ యుగోస్లేవియా ప్రధాని సబోసిక్‌తో సంభాషించాడు ఈడెయా, యుగోస్లేవియాలో బ్రిటిషు రాయబారిగా ఉండే వ్యక్తి ఈ సంభాషణలలో పాల్గొన్నారు.

యుగోస్లేవియాలో సంయుక్త ప్రభుత్వాన్ని ఏర్పరచే విషయమై ఈ మధ్య మార్షల్ టిటోకూ, సబోసిక్‌కూ జరిగిన ఒక బకిరను గురించి ఈ సంభాషణలలో చర్చించి ఉంటారని ఊహిస్తున్నారు.

అమెరికా సాలుసరి ఖర్చులు

కాంగ్రెసుకు రూజ్వెల్టు వార్త

వాషింగ్టన్ జనవరి 9: ప్రభుత్వపు ఆయవ్యయాల అంచనా పట్టీ రూజ్వెల్టు యివ్వాళ అమెరికన్ కాంగ్రెసుకు తెలియపరచాడు. ఈ పట్టీతో చేర్చి సందేశం ఒకటి పంపించాడు. పోరాటం అంతటా ప్రచండంగా ఉన్నదన్నాడు రూజ్వెల్టు. 880000 లక్షల డాలర్లు ఖర్చు పెట్టడానికి కాంగ్రెసు అంగీకరించ వలసి ఉన్నది. నిరుటి ఖర్చు కన్నను ఈ ఏడు 120000 లక్షల డాలర్లు తగ్గింది. పన్నుల్లో విశేషించి మార్పేమీలేదు. ఫెడరల్ ఋణం సాలు మధ్యకి 520000 లక్షల డాలర్లవుతుంది. 12 నెలల తర్వాత 2920000 లక్షల డాలర్లవుతుంది. 700000 లక్షల డాలర్లు యుద్ధంకోసమైనవే (డాలరు సుమారు మూడు రూపాయల విలువ ఉంటుంది.)

యూరపులో యుద్ధం కొనసాగినే ఖర్చులు చాలా భాగం తగ్గిపోవునుకోరాదని హెచ్చరిస్తూ రూజ్వెల్టు ఇలా చెప్పాడు. నాజీలు ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు ఎంత ఆక్రమించుకున్నారో అంతకి రెండింతలు మేరలో జపానుకు రాజ్యంవశపడియున్నది. మన సంయుక్త రాష్ట్రాలంత విశాలపు మేర జపాన్ పరంగాఉంది. యూరపులో కలహం శాంతించంగానే అమెరికా పనితీరిపోదు. ఆక్రమించే దేశాలను పరిపాలించి ఆయాప్రజల నాదరించి సాయపడవలసియున్నది. ఇందుకయే ఖర్చు కూడా ఇప్పటి పట్టీలో చేరేదే.

శాంతిస్థాపనే సమయానికికూడా ఇందులో ఆలోచించారు. విముక్త ప్రాంతాలవారి అవసరాలను తీర్చటానికిన్నీ ఇప్పటికన్న హెచ్చుగా అంతర్జాతీయ సహకారానికి అమెరికా పూనుకోగల దులకన్నూ కూడా ఖర్చు ఆలోచించారు.

యుద్ధంచేసి తిరిగివచ్చేవారికోసం రకరకాల పనులు తలపెడుతున్నారు. పెన్షనులు, పరిహారాలు వైద్యచికిత్స మొదలైనవాటికి 2622687500 డాలర్లు ఖర్చు చేస్తారు. 1944 జూను 30 వ తారీఖు వరకు 15200000 జీవిత భీమా పాలిసీలు 11685067 మందికి 1146230 లక్షల డాలర్లకు జారీచేశారు.

ఫిలిప్పీనులను దీవులను జపానునుండి విడిపించినాక అక్కడ హైకమిషనరు కార్యాలయానికి గాను 296000 డాలర్లు అభ్యంతరశాఖ వారడిగారు.

జర్మనీని ఓడించినాక జపానును ఓడించే లోపుగా అమెరికా ఏంచేయ నెంచిందీ రూజ్వెల్టు సందేశంలో దూచాయగా తెలిసింది.

బ్రెట్టన్ వుడ్ ఒడంబడికను కాంగ్రెస్ ఈ సమావేశంలో అవలంబిస్తుంది. అంతర్జాతీయ ఆర్థిక సహకారం కోసం వనరు కల్పించారు.

ఆహారోత్పత్తి ఇంత అవసరంగానూ ఉంటూ ఉంటుంది. సైన్యాలకి, దేశప్రజలకి మిత్రరాజ్యాలకి, యుద్ధపీడిత దేశాలవారికికూడా ఆహారపదార్థాలు సరఫరా చేయగలగాలి.

రస్తాలు రహదార్లకోసం 490 లక్షల డాలర్లు ఖర్చుపెడతారు.

యుద్ధంకొనగానే అరువుకర్జులు వ్యవస్థ గడ్డవుతుంది. అయినా శత్రువు బారినుండి మనం విడిపించినవారికు వెంటనే సహాయపడవలసి ఉంటుంది.

పాత యుద్ధాలలో అమెరికా దగ్గిర అప్పులుచేసి యుగబెట్టిన దేశాలకు మళ్లీ అప్పులివ్వటానికి జాక్‌సన్ ఆప్షు ప్రతిబంధకంగా ఉంది. ఈశాసనం రద్దుచేయమని రూజ్వెల్టు కాంగ్రెసుకు తొలిసారి మనవి చేశాడు.

బుడాపెస్ట్ యుద్ధం

మాస్కో, జనవరి 9: బుడాపెస్టు ప్రాంతంలో చక్రబంగంలో చిక్కుబడిన జర్మన్ సైనికులను సంహరించడానికి రష్యన్ సేనలు పోరాటం సాగించినవని నేటి సోవియెట్ ప్రకటన తెలియజేస్తున్నది. గుర్రపుపందేలు జరిగేప్రాంతాన్నీ, నగర పార్కునూ, పెట్రోలు యంత్రాగారాన్నీ, టాంకు యంత్రాలయాన్నీ, ఇనుప కార్ఖానాను, ఇంజనీరింగ్ కర్మాగారాన్నీ రష్యనులు పట్టుకున్నారు. గుర్రపు పందేలు ప్రాంతాన్ని జర్మనులు విమానాశ్రయంగా మార్చివేశారు.

'ప్రపంచశాంతి వ్యవస్థలో పాల్గొనడానికి భారతదేశం సర్వదా సంసిద్ధమే'

హాట్‌స్ప్రింగ్స్ సభలో శ్రీమతి విజయలక్ష్మి, పండిట్ ప్రసంగం

హాట్‌స్ప్రింగ్స్, జనవరి 9: 'ఏ ప్రపంచ శాంతిసంస్థలోనైనాసరే ఇతరదేశాలలో సమాన ప్రతిపత్తితో దాధ్యతవహించి పాల్గొనడానికి భారతదేశం సంసిద్ధంగాఉంది. ఐతే. నూతన ప్రపంచవ్యవస్థ ఏర్పడాలంటే, అన్నిదేశాలూ సమానహోదాలో ఉండాలని' మా ఆశయం. అని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇవ్వాళ పత్రికావ్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నది.

పసిఫిక్ సంబంధాల వ్యవస్థ తాలూకు అంతర్జాతీయ సమావేశంలో ప్రతినిధిగా పాల్గొనడానికి ఈమె ఇక్కడికి వచ్చింది.

'కొన్ని దేశాలకు! ఇక్కడ సరియైన ప్రాతినిధ్యం కనపడడంలేదు. ముఖ్యంగా బర్మా, తూర్పు ఇండియా దీవులు, ఇండోచైనా వీటితరపున బ్రిటిషు, డచ్చి, ఫ్రెంచి ప్రతినిధులే పాల్గొంటున్నారు. ఇట్లా వుంటే ఈ సమావేశంవల్ల ఫలితం ఏమీ ఉండదు' అని కూడా ఆమె అన్నది.

అట్లాంటిక్ ప్రణాళిక ప్రకారం ప్రపంచంలోని ప్రజలందరూ, జాతి, వర్ణవిభేదం లేకుండా, సమాన హోదాలో ఉండాలనీ, ఆ పద్ధతిలో నేటి ప్రపంచంలో బలసరాజ్యాలు తావులేదనీ ఆమె అభిప్రాయ పడింది.

"ఆసియాను పాశ్చాత్యదేశాలనుండి రక్షించడానికే తాము యుద్ధంచేస్తున్నటు జపానువారు ప్రచారం చేస్తున్నారు. ప్రాచ్యదేశాల ప్రజల భావాలను కనిపెట్టేవారు తెలివిగా ఇట్లాంటి ప్రచారాన్ని చేస్తున్నారు. ఈ ప్రచారంవల్ల భారతదేశంలో మాకు పైన చెప్పిన సమానహోదా లేని లోపం ఇటీవల మరీ బాగా కనపడుతూ వచ్చింది. కనుక పశ్చిమదేశాలవారు తమశాంతి ఆశయాలేమిటో ప్రకటించడం అవసరం. యుద్ధానంతరం అన్నిజాతులూ సమాన హోదా ఉంటుందనికూడా హామీ ఇవ్వాలి" అని ఆమె అన్నది.

ఫాసిస్టులపట్ల భారతీయుల ప్రాతికూల్యం

ఫాసిస్టులపట్ల, జపాన్‌యెడలా భారతీయులకుగల ప్రతికూలభావం విషయమై శ్రీమతి పండిట్ ఇట్లా అన్నది: "1937-లో జపాన్ వస్తువులను బహిష్కరించడంలో మేము మొదటివాళ్ళం. అప్పుడు అమెరికా ఆదేశానికి వస్తువులను ఎగుమతిచేయడంవల్లనే ఈ యుద్ధం సంభవించడానికిఅవకాశం కలిగింది. అమెరికాచేసిన ఈపొరపాటువల్ల, భారతీయులు జపాన్‌వాళ్ల మూలంగా మృత్యువువాత బడాలసివచ్చింది భారతదేశాన్ని పునర్నిర్మించుకోవడానికుమాత్రం మాకు అవకాశం దొరకలేదు."

భారతీయులలో విభేదాలకు బ్రిటిష్‌వారే కారకులు

భారతదేశ స్థితిగతుల విషయమై ఆమె ఇట్లాఅన్నది: "బ్రిటిషువారు కనక మాకు తాము ఇస్తూవచ్చిన వాగ్దానాలను పాటించినట్లయితే మా కాంగ్రెసూ ముస్లీంలూ ఏకమవడానికి అవకాశం ఉండేది. ఈమధ్య జరిగిన గాంధీకిన్నా సంప్రతి పులు సందర్భములో వైస్రాయ్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని విడుదలచేసి ఉండాల్సింది. అతడు అట్లాచేయలేదు. జిన్నాగారు గాంధిగారి సూచనలను ఆమోదించలేదు. గాంధిగారు కాంగ్రెసు ప్రతినిధి కాదని ఆయన వాదం.

(2 వ పేజి చూడుడు)

రుమేనియా పూర్వరాజు

పారిస్: రుమేనియా పూర్వరాజు కరోల్ ప్రస్తుతము మెక్సికోలో ఒక పెద్ద హోటలులో ఉంటున్నాడు. ఈయన పారిస్‌లో శాశ్వతంగా ఉండిపోవాలనే ఉద్దేశంతో ఫ్రెంచి ప్రభుత్వమును అనుమతించవలసినదని కోరాడు. రాజకీయాలలో పాల్గొనవని హామీఇచ్చాడు కాని డిగాలీ ప్రస్తుత రుమేనియా ప్రభుత్వ అభిప్రాయమును రష్యా ప్రభుత్వ అభిమతమును తెలిసికొననిదే ఏమీచెప్పదలచుకోలేదు. కరోల్ స్వదేశానికి దగ్గరగా ఉన్నటము మాస్కోవారి కిష్టములేదు గ్రీసు విషయములో వచ్చినట్లే రుమేనియాలో కూడా రాజకీయమైన చిక్కులు ఏర్పడుతాయని పరిశీలకుల అభిప్రాయము (ఇం. ప్రె)

ఇం. హోం మెంబరు అహమ్మద్‌నగరం వెళ్లునా?

బొంబాయి కాంగ్రెసు నాయకులకు ఆహ్వానము

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, జనవరి 10: భారతప్రభుత్వపు హోం మంత్రి సర్ ఫ్రాన్సిస్ మోడీగారు పైవారం ఈ ఊరువచ్చి కొద్దిరోజులుంటారు. బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసుసంఘం (ఇపుడు నిషేధించబడినది) అధ్యక్షుడు, బొంబాయి మేయరుగానైన నగీన్‌దాస్ మాస్టరు, కాంగ్రెసు సంఘం కార్యదర్శి యస్. కె. పటిల్ మాజీ ప్రధాని బి. జి. ఖేర్ గారలు మోడీగారిని కలుసుకుంటానికి ఇష్టపడతారాఅని బొంబాయి ప్రభుత్వంనుంచి వీరికి ఉత్తరాలు వచ్చినవి.

ఈ కాంగ్రెసు నాయకులు ముగ్గురున్నూ మోడీగారిని కలుసుకుంటారు. విడుదలై ఉన్న కాంగ్రెసు ముఖ్యులను మోడీగారు కలుసుకోవాలని కుతూహల పడుతున్నారట. ప్రభుత్వం వారినుంచి మరికొందరు కాంగ్రెసు వారికిన్ని జాతీయ వాదులకున్నూ ఇలాగే ఉత్తరాలు వచ్చినవని.

గాంధీగారివల్లనే ఏదన్నా పరిష్కారం కాగలదనీ, ఇపుడు జైళ్లోఉన్న కాంగ్రెసు కార్యసంఘ సభ్యులే సమర్థులనీ బొంబాయి కాంగ్రెసు నాయకులు ముగ్గురూ మోడీగారికి తెలియజెప్పుతారు.

చడీచప్పుడూ లేకుండా మోడీగారు అహమ్మద్‌నగరం పోయి కాంగ్రెసు నాయకులను చూస్తాడని పుకార్లుమీద పుకార్లు పుడుతున్నవి. ఈక్షణానికి అంతా ఎంతో రహస్యంగాఉంది.

రుమేనియా పూర్వరాజు

పారిస్: రుమేనియా పూర్వరాజు కరోల్ ప్రస్తుతము మెక్సికోలో ఒక పెద్ద హోటలులో ఉంటున్నాడు. ఈయన పారిస్‌లో శాశ్వతంగా ఉండిపోవాలనే ఉద్దేశంతో ఫ్రెంచి ప్రభుత్వమును అనుమతించవలసినదని కోరాడు. రాజకీయాలలో పాల్గొనవని హామీఇచ్చాడు కాని డిగాలీ ప్రస్తుత రుమేనియా ప్రభుత్వ అభిప్రాయమును రష్యా ప్రభుత్వ అభిమతమును తెలిసికొననిదే ఏమీచెప్పదలచుకోలేదు. కరోల్ స్వదేశానికి దగ్గరగా ఉన్నటము మాస్కోవారి కిష్టములేదు గ్రీసు విషయములో వచ్చినట్లే రుమేనియాలో కూడా రాజకీయమైన చిక్కులు ఏర్పడుతాయని పరిశీలకుల అభిప్రాయము (ఇం. ప్రె)

మాచ్ ఖండ్ ప్రాజెక్టు

రెండవరోజు సంభాషణలు

(స్వకీయ విలేఖరి)

కటకము, జనవరి 9: మద్రాసుప్రభుత్వ అడ్వయిజరు సర్ థామస్ ఆస్టిన్, ఒరిస్సా ప్రభుత్వ అడ్వయిజరు గోఖలే గార్లు మాచ్‌ఖండ్ ప్రాజెక్టును గూర్చి ఒరిస్సా ప్రభుత్వ భవనంలో ఇవ్వాళ రెండవరోజు సంభాషణలు జరిపారు. బహిరంగ సభలలో వెల్లడైన అభిప్రాయం "దుమూ మాప్రాజెక్టు 100కి 100 పాళ్లు మాదేనని" ఒరియావారంటున్నారు. ఈ జలపాతం చెన్నరాష్ట్రంలోని మాడుగోలు సంస్థానంలోని దవటంవల్ల ఒరిస్సాకేమీ హక్కులేదని మద్రాసుపత్రికలు ప్రచురించినయి. అందువల్ల జలపాతం ఉన్నస్థలం వారిదా వీరిదా అనే విషయం సంభాషణలలో ప్రాధాన్యం వహించవచ్చుననుకుంటున్నారు. సమావేశ విశేషాలనుగూర్చి అధికారరీత్యా ఇంతవరకూ ఏమీ బయటకు రాలేదు. అందువల్ల ప్రజలు ఏమీ తెలియక కొట్టుమిట్లాడుతున్నారు. లేపటి సంభాషణల అనంతరం ప్రభుత్వప్రకటన రావచ్చుననుకుంటున్నారు.

ఇండియాప్రభుత్వపు ఎలెక్ట్రికల్ కమిషనరు హెచ్. ఎం. మాత్యూస్ డెప్యూటికమిషనరు కర్నల్ ఎవాన్సుగార్లు ఇవాళ వెళ్ళిపోతున్నారు.

పాలస్తీనాలో కోడిగుడ్లు కొనటకం

జెరూసలేమ్, జనవరి 7: పాలస్తీనాలో ఒకప్పుడు షిల్లింగుకు 15 లేక 20 చొరకే కోడిగుడ్లు ఇప్పుడు $7\frac{1}{2}$ లేక 10 పెన్నీలకు ఒకటి చొప్పునకూడా దొరకడం బ్రహ్మాండంగా ఉంది.

యుద్ధవార్తలు

టోకియోపై దాడి

న్యూయార్క్, జనవరి 9: టోకియో పారిశ్రామిక కేంద్రములపై అమెరికా విమానాలు పెద్దఎత్తున దాడి గావించినటు స్వాధీనాన్ని బాంబర్ కమాండ్ కార్యాలయంవారు ప్రకటించుచున్నారు.

నేడు టోకియోపై దాడిచేసిన అమెరికన్ విమానాలు నేలుడు బాంబులను వేసినవని జపాన్ వార్తాసంస్థ తెలియచేసింది. ఈదఫా అమెరికన్ విమానాలు క్రొత్తపద్ధతులను ప్రయోగించినవట. కొద్దిమంది మిగా చేరి పలుప్రాంతాల దాడి చేసినవి.

జర్మన్లు దెబ్బ కాచుకున్నారు

లరోచీపట్టణ సమీపంలో మిత్రసేన

లండన్, జనవరి 9: ఆర్డీన్స్‌వంగం ఉత్తరభాగ మంతటా జర్మన్ సేనాని ఫాన్ రుండ్‌స్టెడ్ దెబ్బ కాచుకుంటున్నాడు అధికారప్రకటన తెలియజేస్తున్నట్లు మాంట్‌గోమెరీ కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ఫాన్ రుండ్‌స్టెడ్ తన కవచ, శాల్బలదళాలను మార్చిపట్టణానికిఅగ్నేయదిశగా వెయ్యిగజాలు వెనుకకు ఉపసంహరించాడు. ఈ ఉపసంహార కార్యక్రమం రాక్‌ఫోర్ట్ పట్టణానికి ఏడుమైళ్లు ఈశాన్యంగా జరిగింది.

అమెరికన్‌టాంకులు, శాల్బల దళాలు లరోచీపస్తాల జంక్షను ఒకమైలుదూరంలోకి చొచ్చుకు వచ్చినవి. ఈ జంక్షను వెయిట్‌వర్-బాస్టోన్ రస్తాపై వున్నది.

ఇరవైవిదుమైళ్ల నిడివిగల రంగంలో రుండ్‌స్టెడ్ సైనిక శ్రేణిని జనరల్ మాంట్‌గోమెరీ వెనుకకు నెట్టివేస్తున్నాడు. ఇంతమాత్రంచేతశత్రుశ్రేణిభిన్నాభిన్నమైపోతున్నదని చెప్పడానికి వీలుపడదనిమిత్రదళాల కార్యాలయప్రతినిధి తెలియజేస్తున్నాడు

బ్రిటిష్ రంగంలోని ఉభయపార్శ్వలనా జర్మనులు వెనుకకు తగ్గుతున్నారని మరొక ప్రతినిధికూడా తెలియజేస్తున్నాడు. లరోచీ పట్టణంపై ముట్టడి సాగుతున్నది. మార్కోర్ట్సు, లరోచీలకు మధ్యగావున్న సీల్ అనేగ్రామం మిత్రవశమైంది లరోచీకి మిత్రసేనలు ఐదేవందు ఫర్లాంగుల దూరంలో వున్నారు. లరోచీకి ఈశాన్యంగా నాల్గుమైళ్లలోవున్న సామ్రా పట్టణంపై అమెరికన్ కవచ దళాలు విజృంభిస్తున్నవి. ఇది గ్రాండ్ మెనిల్‌కు 7 మైళ్ళు దక్షిణంగా వున్నది

బాస్టోన్ ప్రాంతంలో అమెరికన్ తృతీయసైన్యంపై జర్మనులు అనేక ఎదురుదాడులు జరిపారు. రైన్‌నది ఒడ్డున స్ట్రాస్‌బర్గుకు ఉత్తరంగావున్న జర్మన్ సారంపై అమెరికన్ సప్తమ సైన్యం దెబ్బతీస్తున్నది. ఈ ప్రాంతంలో కొలనలు, వాగులు వున్నందువల్ల మిత్రసేనలు టాంకులు విజృంభించి పని చేయడానికి వీలుకలగకపోతున్నది. స్ట్రాస్‌బర్గుకు దక్షిణంగా 15 మైళ్లలో పోరాడుతున్న జర్మనుల దూకుడు ఇప్పటికీ తగ్గలేదు. బిట్టిబట్టణ ప్రాంతి యుద్ధగమనం లో మార్పేమీలేదు.

ఉత్తర దక్షిణ దిశలనుంచి విజృంభిస్తున్న అమెరికన్ సప్తమ ప్రథమసైన్యం మధ్యమారం ఇప్పుడు 10 మైళ్ళు మాత్రమే.

ఆర్డీన్స్ ఉత్తరప్రాంతంలో ఉభయపక్షాల మధ్యతీవ్రయుద్ధం జరుగుతున్నదనీ, సాల్మ్, ఓరీ, నదులమధ్య జర్మన్ శ్రేణిని ఛేదించాలని మిత్రసేనలు ప్రయత్నిస్తున్నవనీ నాజీ ప్రకటన.

అమెరికన్ టాంకు దళాలు సామ్రా పట్టణ పరిసరాలలో చేరినవి.

మహాత్ముని ఆరోగ్యము

వార్ధా, జనవరి 9: గాంధిమహాత్ముని ఆరోగ్యము అభివృద్ధియగుచున్నది. ఆయన నిద్రకార్లకు వెళ్లగలుగుచున్నాడు.

గంటల పంచాంగం

తారణ సం॥ పుష్య బ॥ ద్వాదశి 1945 సం॥ జనవరి 11 గురువారం
సూ॥ ద్వా ప 11-54 జ్యే తె 4-0 వర్జ్యం ఉ 8-36 మొ 10-17 వరకు.
బ॥ త్రయో॥ జనవరి 12 శుక్రవారం
సూ॥ త్రి ప 12-24 మూ తె 4-45 వర్జ్యం ఉ 12-12 మొ 1-51 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ పుష్య బ॥ ద్వాదశి
గురువారము

రేషను బియ్యము

ఆహారపదార్థముల రేషనింగు అమలు జరిపి, పదార్థముల పంపకము సక్రమముగ కొనసాగిన, రాష్ట్ర ఆహారసమస్య కొంతవరకైనను పరిష్కారమగునని యాశించినవారందరికిని, గత నాలుగైదుమాసములుగ వివిధ ప్రాంతములనుండి రేషను పదార్థముల గుణములగురించి వచ్చుచున్న వార్తలు ఆశాభంగమును కలిగించిన వని అనకతప్పదు ఉత్తరవిశాఖజిల్లా మొదలు రాయలసీమ ప్రాంతాలవరకు రేషనుపదార్థముల గుణము ఇంచుమించుగ నొకే విధముగ నున్నట్లు గతవారమునందును నేటి పత్రికయందును ప్రకటితమైన మా విలేఖరుల నివేదికలు ప్రకటించుచున్నవి. క్రిందటి పత్రికదినములుగ బెజవాడ రేషను డిపోలయందు కేవలము పశుగ్రాసముగ వినియోగింపదగు బియ్యము సప్లయి యగుచున్నటుల నిన్నటి పత్రికయందు ప్రచురింపబడిన పురప్రముఖుల ప్రకటన తెలుపుచున్నది. బందరు, గుంటూరు కర్నూలులందు ఈ సాలు పంట, బియ్యము సప్లయి చేయుచుండిరనియు తత్ఫలితముగ ప్రజలు పలురకముల వ్యాధులకు గురియగుచుండిరనియు ఆయాపట్టణములందలి మావిలేఖరులు తెలుపుచున్నారు. ఉత్తరవిశాఖజిల్లాయందు ఎందుకును పనికిరానట్టి బియ్యము సప్లయిచేయబడెననియు, ప్రజలు, అంతకు చాలకాలముగ తగిన పోషణలేక నీరసించియుండుటవలన, వివిధ వ్యాధులకు ఆహుతియై రనియు, ఇప్పటికిని పరిస్థితి సంతృప్తికరముగ మారలేదనియు కూడ వార్తలు మాకు వచ్చినవి.

ఇప్పటికి దాదాపు ఒక సంవత్సరముగ రేషనింగు అమలు నందున్నను, గత రెండుసంవత్సరములుగ భారత ఆహారసమస్య విషమముగ నున్నను, ఇంతవరకు ప్రభుత్వం ఆహారవిధానము ఒక క్రమపద్ధతిని అనుసరించుచుండె ననిచెప్ప వీలు లేకుండెను. కడచిన ఆరు మాసములలో వంగరాష్ట్రమునందు ప్రభుత్వము నేకరించి నిలువచేసిన ఆహారపదార్థములు ముక్కిపోయి, పురుగులు పట్టి నిరుపయోగమైనటులు ఇదివరలో ప్రకటింపబడియున్నను.ఇటుల ప్రజలకు దక్కకపోయిన పదార్థము అత్యల్ప మని తలంచుటకు వీలు లేదు. ప్రభుత్వ పదార్థ నేకరణ విధానము సంప్రదాయ కాలేనటుకీడ్ప ప్రాంతము [illegible]. ప్రజల అవసరములు, దేశమందున్న స్థితి మొత్తంలో పరిశీలనలోనికి తీసికొని భద్రత చేయుట ఇత్యాది ప్రధాన విషయములు ప్రభుత్వము అవసరమగునంతశ్రద్ధ, జాగరూకత చూపకుండుట శోచనీయము నేడాంధ్రదేశమున పలుప్రాంతములు దేర్పడిన పరిస్థితులు ప్రభుత్వ మవలంభించిన విధాన ఫలితము లనుట అతిశయోక్తి కానేరదు. సరియగు ఆహారపదార్థములు ప్రజలు కందునట్లు చేయుటకు ప్రభుత్వ మనుసరింపవలసిన విధానమును ఇదివరలో సూచించియుంటిమి. పదార్థపరిశీలకుల నియమించి, ఆహారపదార్థముల నన్నింటిని, ముఖ్యముగ బియ్యమును ఇట్టి అధికారులు సరియైన పనిసిఫార్సు చేసిననే ప్రభుత్వము నేకరించి పంపకము చేయు ననియు ప్రభుత్వము ప్రకటించియుండెను. తదనుగుణముగ కొంతపని జరిగియుండవచ్చును. కాని జరుగవలసినది ఇంకను చాల గలదని వార్తలు స్పష్టము చేయుచున్నవి.

సాధారణ పరిస్థితులయందు, అలవడిన ఆహారపదార్థములు లభించినపుడే ప్రజల ఆరోగ్యము, మరణప్రమాణము ఆందోళనకరముగ నుండెను. ఆహారనిపుణులు ఆక్రాయడ్‌గారి విషయమై తెల్పిన భావములు గమనార్హము.

"ఇండియా ఆనారోగ్యదేశము. మాతాశిశువుల మరణప్రమాణ మత్యధికము. ఆయుఃప్రమాణముకూడ బహుతక్కువ. ప్రజలు అనారోగ్యముగనుండుటకు, వ్యాధిగ్రస్తులగుటకు అకాలమృత్యువాతబడుటకు అనేకకారణములు గలవు. . . . . పుష్టికరమగు ఆహారలేమి ఈ వ్యాధి ప్రాబల్యమునకెంతవరకు కారణమను ప్రశ్నకు ఖచ్చితమగు సమాధానము లభింపదు. కాని ప్రజల హీన ఆరోగ్యస్థితికి ఆహారలేమి ప్రధానకారణములలో నొకటని రూఢిగ చెప్పవచ్చును."

కనుక ఆహారసమస్య కేవలము వర్తమానకాలమునకు సంబంధించినదె గాక, భావిభారతదేశాభ్యుదయమునకును అత్యంత ముఖ్యమైనది. వాతక్షీణాత్యుల ఆహారమునందు వస్తుతః పుష్టితక్కువ. బియ్యముపై నాధారపడిన తల్లులు పాలయందు పుష్టితక్కువ నియు, అందువలన పిల్లలు వ్యాధిగ్రస్తులై మృత్యుదేవత కాహుతియై పోవుచుండి రని నానాజాతిసమితి ప్రజారోగ్యశాఖవారి నివేదికయందు పేర్కొనబడియున్నది. పుష్టికరమగు ఆహారము లభింపజేయుటయటు లుండ పుచ్చిపోని, పురుగులు పాలు గాని పదార్థమైనను ప్రభుత్వము ప్రజల కందచేయలేకపోవుట విషాదకరము.

నేటి అసాధారణ పరిస్థితులయందు కూడా సాధ్యమగు సంస్కరణలు లేకపోలేదు. లభ్యమగు పదార్థముల సద్వినియోగపరచిన, నేటి ఆర్థిక పరిస్థితులలో కూడ ఎంతేని సాధింపవచ్చునను ప్రభుత్వం ఆహారనిపుణుని యభిప్రాయముతో నేకీభవించుట కెట్టి నిరోధములునూ గనిపింపవు. భారతదేశమునందు జీవితపరిస్థితుల నభివృద్ధి చేయుటకు మున్ముందు ఈ 'చెడు ఆహారము'పై దండెత్తుట అత్యంతావశ్యక మని అక్రాయడ్‌గారు హెచ్చరించిరి.

పుష్టికరమగు ఆహారము లభింపచేయుట కవసరమగు పథకనిర్మాణము, కార్యాచరణ మటుంచినను, 'రాష్ట్రప్రజకు ప్రస్తుతము పంపకమగుచున్న పదార్థముల గుణమును వృద్ధిచేయుటకు ప్రభుత్వము వెంటనే చర్య తీసికొనునని ఆశించుచున్నాము. ఇందులకధిక ధనవ్యయముగాని, మితిమించి సిబ్బందిగాని యవసరము లేదు. ముందుగ, నేకరించియుంచిన పదార్థము సకాలమున పంపకమగునట్లు చూచుటయు, కొత్తగ నేకరించి ధాన్యము గోదాముగ నుంచునట్లు చూచుట ప్రభుత్వ కర్తవ్యము.

ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీ సమావేశ కర్తలకు సూచన

రాష్ట్ర అసెంబ్లీ నిర్మాణము యితర రాష్ట్రములలో 1942 సంవత్సరము ఆగష్టు నెలకు ఇటీవల జైలునుండి వచ్చినవారును, లోగడ రాష్ట్రకాంగ్రెస్ సంఘములోని సభ్యులను సమావేశపరచి, రాష్ట్ర అసెంబ్లీ నిబంధనల యేర్పాటుగావించి, రాష్ట్రకాంగ్రెస్ అసెంబ్లీని నిర్మాణంచేసి వున్నారు. కాని మన ఆంధ్రరాష్ట్రంలో పై పద్ధతులకు విరుద్ధంగా నడుచుట నెల లోనే, జిల్లాకు రేమందిని తయారుచేసి కాంగ్రెస్ శాసన సభ్యుల కూడగట్టుకొని వారితోనే రాష్ట్ర అసెంబ్లీ నిర్మాణము కావింపయత్నించుట న్యాయసమ్మతం గాదని మా అక్షేపణ తెల్పుచున్నాము.

ప్రతిజిల్లాలోని కాంగ్రెస్ ప్రముఖులు డిటెన్షన్‌లోనుండి డిశంబరు నెలలో విడుదలై వున్నారు. ఈ నెల తే 15 ది లోగా మరికొందరు విడుదల గావచ్చును. కాని ప్రస్తుతము ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అసెంబ్లీ సమావేశాన్ని నిలుపుదల చేయుచూ, ఆగష్టు తీర్మానం యొక్క సంపూర్ణ విశ్వాసంగలిగి 1942 లో జైలుకు వెళ్లిన వారినీ, లోగడ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘసభ్యులను సమావేశపరచి, రాష్ట్ర అసెంబ్లీ నిర్మాణమును గావింపవలెను.

ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీ సమావేశకులు పై విషయాన్ని గమనించి, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాన్ని నిలుపుదలచేసి, చాలామంది కాంగ్రెస్ సభ్యుల అసంతృప్తికి అవకాశమివ్వక సక్రమమైన పద్ధతులమీద నిర్వాటు చేయుదురని విశ్వసిస్తున్నాము.

ఇట్లు: బొమ్మా శేషారెడ్డి, చీళ్ళ గురునాథం, యన్. వి. రంగాచార్లు ముత్తిరాజగోపాలరావు, వేమూరు లక్ష్మయ్య.

వెన్నెలకంటి రాఘవయ్యగారి సూచన

శ్రీ రాఘవయ్యగారిట్లు వ్రాయుచున్నారు: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ సమావేశము 19 వ తేది ఏలూరులో జరుగునని సమావేశకర్తలు ప్రకటించినారు. దీనివ సూచనలను వారు గమనింపదగిన వైనందున మనవిచేయుచున్నాను.

(1) పై సమావేశానికి ఇంతవరకే కాక, జనవరి 14 వ తేదివరకు విడుదలైన డిటెన్యూలను, శిక్షింపబడిన కాంగ్రెసువారిని ఇతర రాష్ట్రాలలో చేసినట్లు అందరిని ఆహ్వానించి వారిలోనుండి కార్యకర్తల్ని యేర్పరచుట ఉత్తమము.

(2) ఈ అసెంబ్లీకి పాతవారు సభ్యులు అనవసరమని లోగడ ముద్రకు కాంగ్రెసు ముఖ్యులు ప్రకటించిరి. ధనవంతులు చేతి చిచ్చులమీదనే ఆధారపడవలసిన అగత్యము కాంగ్రెసువంటి ప్రజాసంస్థకు ఉండకూడదు. అది క్షేమకరముకాదు.

(8) నూలు సభ్యత్వము ముచిదేకాని అనుసరణ యోగ్యముకాదు. కష్టమైనపని యని కాదు. కాని దీన్ని జరిపించే క్రమశిక్షణ కాంగ్రెసు వారిలో లేదు. ఇదికరలో ఈ మరతు దుర్విధివశాత్తు గమైనందువల్ల నే రద్దయినది. కాంగ్రెసులోనే లేనిమరతును అసెంబ్లీలో ప్రవేశపెట్టుట సమంజసముకాదు. దీనికన్నా ఇంత ఖద్దరును నెల ఒకటింటికి విక్రయించిన వారే భద్రత్వమును కలిగియుందురని నిర్ణయించుట లాభకరము, సాధ్యము.

(4) అన్నిటికన్న ముఖ్యమైనది అసెంబ్లీని "పార్టీ" సంస్థగా మార్చుట. ఒక్క కమ్యూనిస్టు, రాయిస్టులే కాక, ఇతర యేరాజకీయ పార్టీకి సంబంధించిన వారిని కూడ ఇందులో చేర్చుకోకూడదు. రెండు ఆవులపాలు త్రాగేవారికి కాంగ్రెసులో గాని కాంగ్రెసుపని చేయదలచుకొన్న అసెంబ్లీలోగాని ఉండ వీలుండదు. పార్టీ తత్వాన్ని అనుసరించకపోయినట్లే కాంగ్రెసుకు ప్రస్తుతపు గతిపట్టింది. కాంగ్రెసును పరముట్టుగా తనుపార్టీప్రయోజనాలకు ఉపయోగించువారు కార్మికులు కానిండి, కిసాన్లు కానిండి కాంగ్రెసును వీడిపోవుట ధర్మము. కాంగ్రెసే కార్మిక, కర్షకసేవను ఉపసంఘములద్వారా చేయవలెను. అవసరమైనపుడు కాంగ్రెసుపు బహిరంగముగ గాని, రహస్యముగగాని ధిక్కరించేవారు కాంగ్రెసుపు శత్రువులు తమ పార్టీసభ్యులను కాంగ్రెసు వాసనగలవారికి గడియలు వేసేవారు కాంగ్రెసులో ఎట్లయినా దూరుటకు యత్నించుట తగనిపని. వీరు ప్రయత్నించుకొలది వీరిపై సందేహము హెచ్చుచు నుండును.

(5) రాబోవు మాసము తప్పక వైశాఖలో మ్రగ్గిన గ్రస్తగున్న దేశభక్తులు కుటుంబ పోషణకు పూనుకొనవలెను. ఇంతకన్న మిగిలినపని అసెంబ్లీకి లేనే లేదు. వ్యర్థమైన ఎన్నిక ప్రచారములకు పోటీలకు వలు ధారబోసే కాంగ్రెసు వారికి ఈపని అసాధ్యము కాకూడదు. కేవలము జైలుకుపోవుట వచ్చుటే కాదు కాంగ్రెసు పని. సేనకు తిండిపెట్టలేని సేనానాయకులు వార్తిక తిరునాళ్లలోపైన ధనవంతుల పెట్టుబడ్డలపైన జీవనానికి ఆధారపడే పార్టీలు మనదేశములో తప్ప ఇతర దేశాల్లో కనుపడవు. రాష్ట్రమంతా తిరిగి ప్రచారమును పైపడి ప్రాంతీయుడు అసెంబ్లీ ఎన్నికయుండుకొనవలెను.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘం

కార్యవర్గ సమావేశం

విజయనగరం, జనవరి 6: ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం జనవరి 4, 5 తేదీలలో శ్రీ జె. వి. కె వల్లభరావుగారి అధ్యక్షతక్రింద విజయనగరంలో జరిగింది.

కలకత్తాలో డిశంబరు 28, 29, 30 తేదీలలో జరిగిన 8 వ. అఖిలభారత విద్యార్థి మహాసభ ప్రకటనను యీ సమావేశంలో యేకగ్రీవంగా ఆమోదిస్తూ అ. భా. విఫెడరేషన్ యెడల సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి నరసయ్యగారు విద్యార్థి సంఘాలగూర్చి శ్రీ కాళేశ్వరరావుగారు గావించిన ప్రకటనపైయిచ్చిన సమాధానాన్ని కూడా యీ సమావేశంలో ఆమోదించారు.

ఉత్కళ విశ్వవిద్యాలయాధికారులు ఆంధ్రభాషను రెండవపార్టు క్రింద తొలగించి దాని స్థానంలో సంస్కృతాన్ని ప్రవేశపెట్టినందుకు ఖండిస్తూ, ఒరిస్సా రాష్ట్రంలో ఆంధ్ర విద్యార్థులకు తెల్గుగా బోధించాలని విశ్వవిద్యాలయాన్ని హెచ్చరిస్తూ తీర్మానం చేశారు. రావు కమిటీ బిల్లుపై పరణలు సూచిస్తూ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి గావించిన ప్రకటనను బలపరుస్తూ తీర్మానించారు.

వరిపంట దార్ల రాయబారులు

నెల్లూరు రైతుసంఘము

నెల్లూరు, జనవరి 7: నెల్లూరుజిల్లారైతు సంఘసమావేశము శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. వరిపంటదార్ల సమావేశము వారి తీర్మానాలను ఆంగీకరించినారు. ధాన్యాన్ని కొని బియ్యాన్ని కొనే గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసరుకు రైతు సరఫరా చేయడానికి అంగీకరిస్తూ ప్రభుత్వమువారు ప్రకటనచేయవలసిందిగా కోరినారు.

ఈనాం బిల్లు సవరణలను వెంటనే ప్రభుత్వమువారు అమలులో పెట్టవలసిందని తీర్మానించారు. వెంకటగిరి జమీందారుగారికిన్నీ రైతులకున్నూ సమాధ్యక్షుడిర్పేటందుకు మార్గాలను ఎతకడానికి శ్రీ బి. గోపాలరెడ్డిగారినిని వి. కోదండరామరెడ్డిగారిని ఉపసంఘముగా నియమించినారు.

ప్రత్యేకముగా ఆహ్వానించినందువల్ల కమిటివారి సమావేశానికి ఆచార్య రంగా హాజరు అయినారు. ఎక్కువధరలు రావడానికి ఆయాపదార్థాలను గురించి యావత్తునివయములను పోషణచేయవలసిందిగా చెప్పినారు. ప్రభుత్వ ఎడ్వయిజర్లతో తమకు ఈ మధ్యజరిగిన సంభాషణలను గురించిన్నీ ముచ్చటించినారు. నెల్లూరు జిల్లా వరిపంటదార్ల సమావేశము చేసిన తీర్మానాన్ని గురించి ప్రభుత్వమువారితో సంప్రదించడానికి రాయబారులను నియమించారు

కర్నూలు జిల్లాలో వేరుసెనగ, ప్రత్తిధరలు

హెచ్చింపవలెనను సూచన

కర్నూలు, జనవరి 9: కర్నూలుజిల్లా రైతుసంఘము తరపున అధ్యక్షుడగు శ్రీ చంద్రా పూర్ణారెడ్డిగారు గతశనివారం జిల్లాకలెక్టరగు శ్రీ యం. శేషాద్రి ఐ. సి. యస్. గారిని సందర్శించి జిల్లాలో రైతులు జొన్నలు, వరుసెనగ, ప్రత్తి మొదలగువాటికి ధరలు పడిపోయినందున పడుచున్నకష్టములను వివరించుచు ఒకజ్ఞాపికను సమర్పించిరి.

ప్రభుత్వమువారు 2½ మణుకు జొన్నల కనీసధర 17-8-0, అధికధర 18-8-0 వంతున నిర్ణయించి ప్రభుత్వయేజంట్లు తప్పయితరులు కొనరాదని ఉత్తరవుచేయవలెననిరి.

వేరుశెనగ మణుకు రూ 12-0-0 ప్రకారం వర్తకులు కొనవలెననీ, ప్రత్తిని రాష్ట్రం లేక కేంద్రప్రభుత్వమే 1943-44 లో నుండిన ధరల ప్రకారం కొనవలెననిరి.

ఎస్. ఎస్. ఎల్. సి. సెలెక్షన్లు

హిందూపురంలో ఆందోళన

హిందూపురం హైస్కూలులో ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులు 40 మందికి సెలెక్షన్లలో పదిమందిని అట్టిబెట్టేశారు. మున్న సాయంత్రం స్కూల్ ఫైనలు విద్యార్థులు, సందర్శకులు శ్రీ ఎం. సుబ్బారావుగారి అధ్యక్షతను సభ సమావేశమై నిలిపివేసిన వారినికూడా విద్యాశాఖాధికారులకప్పగించవలసిందని కోరినారు. స్థానిక స్థానివారణ సహాయసంఘాధ్యక్షులైన శ్రీ రావుసాహెబ్ ఆర్. రాజారావుగారు కూడా అధికారులకు విజ్ఞప్తి పంపారు. పురములో చాలా అసంతృప్తి ప్రబలింది.

ప్రోనోటు మొత్తాలు: ఋణనివారణ చట్టం

ఫుల్ బెంచికి రిఫరెన్సు

చెన్నపురి, జనవరి 10: బెంగాలు ఋణదాతలచట్టం 7 (40) క్రింద అప్పీలులో ఫెడరల్ కోర్టువారు ఆయాస్టు ప్రోనోట్లకు సంబంధించినంతవరకు చెల్లవని తీర్పు ఇచ్చి ఉన్నారు. మద్రాసు యాక్టు ప్రోనోట్లకు సంబంధించినంతవరకు చెల్లుచుందని మద్రాసు ఫుల్ బెంచివారిచ్చిన తీర్పుకు అది ఎంతవరకు వర్తిస్తుందో, ఎంతవరకూ మారుస్తుందో తెలుపవలసిందిగా న్యా॥ వార్డ్సువార్తు, న్యా॥ సత్యంజలి శాస్త్రిగారలు 1427 (48) నెంబరు అప్పీలులో ఫుల్ బెంచికి రిఫరుచేశారు.

మద్రాసు ఋణనివారణ సహాయచట్టం (4-1938) అమలులోకి వచ్చాక వ్రాసిన ఒక ప్రోనోటును పురస్కరించుకొని రాజోలు తాలూకా మునసబుకోర్టులో పడ్డ దావాపై ఈ నెంబరు అప్పీలు మద్రాసు హైకోర్టులో వచ్చింది. ఈ ప్రోనోటు అసలు 1927 లో వ్రాయబడింది ఋణనివారణచట్టం వచ్చాక నోటు తిరగ వ్రాశారు చట్టంవల్ల తుడిచిపెట్టుపోయిన వడ్డీ ఈ ప్రోనోటులో చేరుతే చెల్లుతుందా అన్నది ఒకప్రశ్న. న్యా॥ పతంజలిశాస్త్రిగారు ముందు ఈ దరఖాస్తును విచారించి న్యాయమూర్తుల బెంచీకి రిఫరు చేశారు. అది న్యా॥ వార్డ్సువర్తు, న్యా॥ పతంజలి శాస్త్రిగారల ఎదుట విచారణకువచ్చినప్పుడు ఫెడరల్‌కోర్టు తీర్పువచ్చింది. ఆతీర్పు వచ్చాక నిన్న నీ అప్పీలు విచారించారు ఆతీర్పు ఫెడరల్ లా జర్నల్ 269(1941) రిపోర్టుఅయింది. ఆతీర్పు ననుసరించి మద్రాసు ఋణనివారణ సహాయచట్టం, వ్యవసాయదారుల ప్రోనోట బాధ్యతకు సంబంధించినంతవరకు రాష్ట్రీయ శాసనసభవారి అధికారానికి మించియున్నదని అప్పీలు ప్రతివాదులు వాదన అయినందు న్యాయమూర్తులు పదరు ఫెడరల్ కోర్టు తీర్పునూ, 1939 బి. ఎల్. ఆర్. మద్రాస్ 159 లో రిపోర్టు అయిన మద్రాసు హైకోర్టు ఫుల్ బెంచి వారి తీర్పును పరిశీలించి ఫెడరల్ కోర్టువారి తీర్పు మద్రాసు హైకోర్టువారి తీర్పు కేవిధంగా వర్తించేది ఫుల్ బెంచివారు తెలుపగోరారు.

శ్రీ చల్లా రామారావుగారు అప్పెలెంట్ల తరఫునను, శ్రీ వేదాంతం సుబ్రహ్మణ్యంగారు రెస్పాండెంట్ల తరఫున వాదించారు

ఖూనీ కేసులో ముద్దాయిల విడుదల

చిత్తూరు సెషన్స్‌జడ్జి తీర్పు

చిత్తూరు, జనవరి 7: వాయల్పాడు తాలూకా నల్లప్పరెడ్డివారిపల్లె వాస్తవ్యుడు సిద్దారెడ్డి అను వాని హత్యసందర్భంలో పోలీసువారు ముద్దాయిపై కేసు పెట్టిరి.

చిత్తూరు సెషన్స్‌జడ్జిగారు ఈ కేసు విచారించి ముద్దాయిలను విడిచిరి. ప్రాసిక్యూషన్ సాక్ష్యము నమ్మతగినట్లు లేదనియు, మేజస్ట్రేటు ముద్దాయిల స్టేటుమెంట్లు దాఖలుచేసుకున్న పద్ధతి క్రమవిరుద్ధముగా నున్నదనియు విమర్శించి పై విధంగా తీర్పు చెప్పిరి.

మైసూరు మహారాజు తిరుపతియాత్ర

తిరుపతి, జనవరి 9: ఈ దినము తిరుపతికి మైసూరు మహారాజుగారు యాత్ర వచ్చిరి. తిరుమలకు వెళ్ళి శ్రీ వేంకటేశ్వర స్వాములవారిని దర్శించిరి. అచ్చట దేవాలయ మర్యాదలను స్వీకరించిరి. శ్రీ స్వాములవారికి వజ్ర [illegible] సమర్పించిరి. వెంటనే తిరుమలనుండి తిరుపతికి వచ్చి శ్రీ గోవిందరాజ స్వాములవారినిన్ని శ్రీ కోదండరామ స్వాములవారినిన్ని దర్శించి తిరుచానూరికి వెళ్ళి శ్రీ పద్మావతి అమ్మగారిని దర్శించిరి. రేపటిదినము శ్రీ కాళహస్తికి బస్సురూరు.

తిరుపతికి మైసూరు రాజవంశస్థులు వచ్చుట ఇదియే మొదటిసారి.

జిన్నా జన్మదినోత్సవం

జనవరి 5: క్యాయిదే ఆజం జిన్నాగారి 68 వ జన్మదినోత్సవ సందర్భంలో జనాబ్ సయ్యద్ సలాఉద్దీన్, ఎస్. అబ్దుల్లా హుస్సేన్, ఎస్. ఎం. ఎ. అజీజ్‌గారలు ఇస్లాంపేట బహదూర్ చౌకులో ఒక గ్రంథాలయాన్ని స్థాపించి విందు చేశారు. మున్సిపల్ ఛేర్మన్ రా. సాడి. గోవిందరాజులుగారు గ్రంథాలయ ప్రారంభోత్సవం చేశారు. డా॥ ఘంటసాల సీతారామశర్మగారు అధ్యక్షతవహించారు. ఆలీబేగ్‌గారి ఉపన్యాసాన్నొకరు వేశారు.

గొప్ప ఊరేగింపు జరిగింది. సాయంత్రం మున్సిపల్ హైస్కూల్ దగ్గర పెద్ద బహిరంగసభ జరిగింది. పలువురు జిన్నాగారి ప్రతిభను పాకిస్తాన్‌గూర్చి మాట్లాడారు. హిందూ ముస్లిముల అభిప్రాయాలతో సభ ముగిసింది.

కాంగ్రెస్ ప్రాథమిక సభ్యులు

శ్రీమతి సరోజినీనాయుడు వివరణము

కలకత్తా, జనవరి 9: శాస్త్రదృష్ట్యా కాంగ్రెస్ ప్రాథమిక సభ్యుల స్థితిని వివరించుచు శ్రీమతి సరోజినీ నాయిడుగారు ఈ క్రింది ప్రకటనను గావించుచున్నారు:

ఇటీవల దేశమునందలి వివిధ ప్రాంతములలో కాంగ్రెస్ సేవకుల సంఘములు స్థాపింపబడినవి. ఈసంఘములవారు కమ్యూనిస్టులను చేర్చుకొనుటలేదు ఇట్టి సంఘములు స్థాపింపబడిన నాటినుండియు, శాస్త్రదృష్ట్యా కాంగ్రెస్ ప్రాథమిక సభ్యుల స్థితి యేమో స్పష్టముచేయవలసినదని నన్ను నిరంతరముగా వత్తిడిచేయుచున్నారు

ప్రస్తుత సమయమున యిది సజీవమైన సమస్యకాదు. ఎందువల్లననగా, ప్రాథమిక సభ్యులనుచేర్చు హక్కుగలట్టియు, కాంగ్రెస్ సిద్ధాంతములకును నియమ నిబంధనలకును వ్యతిరేకముగాచేయు సభ్యులను తొలగించు అధికారము కలట్టియు జిల్లా, రాష్ట్రీయ సంఘములపై యింకను నిషేధములున్నవి. అవి పని చేయజాలవు. ఈ క్రొత్త కాంగ్రెస్ సేవకుల సంఘములు నిర్మాణ కార్యక్రమమును కొనసాగించుట కేర్పరుపబడిన తాత్కాలిక సంస్థలు మాత్రమే కనుక సంస్థకు నియమ నిబంధనము లేర్పరుచుకొను హక్కు, తమ యిష్టము వచ్చినవారిని సభ్యులుగా చేర్చుకొను హక్కు ఈ సంఘములకున్నప్పటికి ఒక్క రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘములకు మాత్రమే కల అధికారములలో నొక్కదానిని గూడ అవి చలాయింపలేవు. కాంగ్రెసు ప్రజలందరికి ప్రాతినిధ్యము వహించు సంస్థయై యున్నది. 18 ఏళ్లు పైబడి, కాంగ్రెస్ ప్రమాణపత్రములో పంతీకములు చేయు స్త్రీలు, పురుషులు దానిలో చేరవచ్చును. వారు కాంగ్రెస్ సంస్థల కార్యనిర్వాహకులుగా ఎన్నుకొనబడవచ్చును. కాంగ్రెస్ కార్యక్రమములన్నిటిలోను పాల్గొనవచ్చును. కాంగ్రెసులో చేరువారు కాంగ్రెస్ ఆశయముల యెడలను, కార్యక్రమముల యెడలను, కాంగ్రెస్ పతాక యెడలను అచంచలులును, నిర్ద్వంద్వయును అగు భక్తి విశ్వాసములతో నుండవలెననియు, కాంగ్రెస్ విధానమునకు విరుద్ధమైన కార్యక్రమములకు ప్రత్యక్షముగాగాని, పరోక్షముగాగాని, తోడ్పడరాదనియు మాత్రము కాంగ్రెస్ కోరుచున్నది

ఈ సందర్భమున మరియొక విషయము గూడ నేను చెప్పదలచును. కాంగ్రెసుతో సంబంధములేని రాజకీయ వర్గములు, పక్షములుగాని, రాజకీయ ప్రాముఖ్యంకల మత సంస్థలుగాని తమ ప్రచారము నిమిత్తమై కాంగ్రెస్ పేరు ప్రతిష్ఠలను ఉపయోగించుకొని తద్వారా ప్రజల మానసములను కలవరపెట్టుట యొకమాత్రమును వీలు లేదు. (ఆ. ప్రె.)

పసిఫిక్ రిలేషన్సు సభ

1 వ తేది తరువాయి

గాంధిగారితో సమాధానానికి రాలేక పోవడం ద్వారా జిన్నాగారు చాలా వెలితి పడ్డారు.

దేశస్వాతంత్ర్యం విషయమై ముస్లిమ్లున్నూ పట్టుదలగానే వున్నారు

భారతదేశంనుంచి వచ్చిన ఇంగ్లీషు ప్రతినిధి జనాబ్ బ్యూర్ కిద్వాయ్ ఇట్లా అన్నారు: భారతదేశం స్వతంత్రంగా ఉండాలన్న విషయంలో ముస్లిము కూడా ఇతర భారతీయులు ఉన్నంత పట్టుదలతోనే ఉన్నారు.

బ్రిటిషువారు ఎట్లా అడమంటే అట్లా ఆడుతున్నారని ముస్లిములను అనడంతప్ప భారతదేశంలోని ముస్లిములు రెండురంగాలలో పోరాడవలసి వుంది అటు బ్రిటిషు ఆధిపత్యం పోగొట్టకోవాలి. ఇటు ముస్లిమేతర ఆధిక సంఖ్యాకుల పోరును పోగొట్టుకోవాలి. వీళ్లు అధిక సంఖ్యాకుల పరిపాలన ఉండాలన్న దానిపై ఆధారపడి స్వాతంత్ర్యం కోసం పాటుపడుతున్నారు.

జాతీయత విషయమై పాశ్చాత్య దేశాలలో ఉన్న సూత్రాలను భారతదేశానికి అన్వయించడం ద్వారా భారతదేశ సమస్య పరిష్కరించడం పడనిపని అని గడచిన దశాబ్దాలలో తేలిపోయింది. హిందువులకూ, ముస్లిములకూ గల విభేదాలకు అవసర ప్రాధాన్యం వచ్చింది. 6 కోట్లమంది అస్పృశ్యులుగా ఉండడంవల్ల యూరప్‌లోని పద్ధతిని ఏర్పరిచిన భారతజాతీయ మాత్రము కానానికి సరిపడని శాసుండా పోతోంది.

మాస్కోలో మతలముల సమితి

మాస్కో: క్రైస్తవ, జ్యూ, బౌద్ధ, మహమ్మదీయ, మత ప్రతినిధులతోకూడిన సమితి ఒకటి మాస్కోలో ఏర్పడినది. సోవియటు ప్రభుత్వమునకు ఈమతములకు సంబంధములు నేర్పరచే సంస్థగా ఉండును. (ఇం. ప్రె)

చైనాలో కొత్త ఎన్నికలు

డా॥ టి. వి. సూంగ్ వెల్లడించిన వివరాలు

కలకత్తా, జనవరి 8: చుంకింగు నగరంలో విదేశ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు చైనాప్రభుత్వ విదేశాంగ వ్యవహారాల డైరెక్టరగు డా॥ టి. వి. సూంగు గారిట్లు చెప్పిరి:

చైనాలో "పీపిల్స్ కాంగ్రెసు" (ప్రజా ప్రతినిధి సభకు) యెన్నికలు జరుగవలసియున్నవి. ఈ యెన్నికలు పూర్తిగా జరుగునో లేదా కొన్ని సభ్యత్వ స్థానాలకే జరుగునో ఇప్పుడు చెప్పడానికి సాధ్యంకాదు.

వెనుకటి ఎన్నికలు చైనా జపాను యుద్ధం ప్రారంభమునకటకు ఒక సంవత్సరము రు జరిగియుండెను. అప్పుడు జరిగిన ఎన్నిక కూడా సమగ్రంగా జరగలేదు. అప్పుడు ఎన్నుకోబడిన సభ్యులలో కొందరు దరిమిలాను నసిపోయినారు. ఇంకా సభ్యులుగా మిగిలియున్న సభ్యులు తిరిగి ఎన్నికలకు అభ్యర్థులుగా ఉంటారో లేదో చెప్పలేము. ఇప్పుడు జరుగబోయే ఎన్నికలలో దేశములోని అన్ని పార్టీల ప్రతినిధులున్నూ చేరిఉంటారు. ప్రాతినిధ్యం ఎట్లా ఉండాలో అనివిషయమై ప్రజాభిప్రాయం తెలిసికోవలెనని ప్రభుత్వం ఆశిస్తోంది.

చైనా సేనలను పీపిల్స్ అసెంబ్లీలో ఎందరు ప్రతినిధులు ఏవిధంగా ఉంటారని అడిగినే, కౌన్సిలరు అయిన పి. హెచ్. చాంగుగారు యిలా చెప్పారు. ఈ అసెంబ్లీ మొత్తం 1936 చట్టరిబంధనల ప్రకారంగా 12,000 మంది ప్రతినిధులుండాలి ఆయా ప్రాంతాలనుంచి ఎన్నుకోబడేవారు 655 మంది— వేర్వేరువృత్తులకు సంబంధించిన ప్రతినిధులు 880 మంది ఉంటారు. చైనాలో యీశాన్య ప్రాంతాలవారు మంగోలియావారు టిబెటు ప్రతినిధులు న్నూ ఖండాంతర వాసీయుల ప్రతినిధులున్నూ వెరశి 155 మంది ఉంటారు.

చైనా జపాను యుద్ధానికి పూర్వం 950 మంది ఎన్నుకోబడ్డారు. వివిధప్రాంతీయ ప్రతినిధులు వారిలో 557 మంది ఉన్నారు. ఆయా వృత్తుల ప్రతినిధులు 311 మంది ఉన్నారు.

ప్రత్యేకంగా యీశాన్య ప్రాంతాలకు టిబెటు వగైరాలకు 82 మంది ఎన్నుకోబడియున్నారు.

వృత్తుల ప్రకారంగా యెన్

పండిత బహుమానము

జ్యోతిష విద్వత్ శిరోమణి పండిత బహుమానం

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా వర్తినేనిపాలెము గ్రామం, ఆర్యవైశ్య సంఘమువారున్ను బ్రహ్మశ్రీ పి. సి. సుబ్రహ్మణ్యం పంతులుగారున్ను ఆర్యవైశ్యుల జ్యోతిషశిరోమణి బిరుదాంకితులును అయిన రాచమడుగు సుబ్రహ్మణ్యము గుప్తగారికి గత 29-10-44 దిన వారిచేత జ్యోతిషశాస్త్ర పుపన్యాసమునకు శ్లాఘించి నూటపదహార్లు రూపాయలున్ను శాల్వయున్ను వస్త్రములున్ను బంగారు మకరకుండలములున్ను ఉపాయనముగా సమర్పించి వారిప్రతికిపాత్రులైరి వైశ్యసంఘస్థులు, ఓం త్రియంబకేశ్వరానంద రాజయోగస్వాములైన,

ఎన్. సుబ్బరాయ శ్రేష్టిగారు

వేలం నోటీసు

నందలూరు కో-ఆపరేటివ్ బాంక్ (లిమిటెడ్) నందలూరు

పై బ్యాంకి స్వాధీనానుభవములో నెం. 5 రు వార్డులో వుండు నెం. 190 రు గల యిల్లున్ను నెం. 6 రు వార్డులో వుండు నెం. 59 రు గల యిల్లున్ను ఆయా ఇండ్లకద్ద 1945 సం॥ జనవరినెల 25 వ తారీఖున పగలు 11 గంటలకు బహిర్బంగముగా వేలము వేయబడును. కాన పదరు వేలములో పాడదలచుకొన్నవారు స్వయముగా గాని, వారి ఏజెంట్ల ద్వారాగాని హాజరయి పాటలనిదిగా తెలియజేయుడైనది. ప్రతి పాటదారున్ను ఈ క్రింది షరతుల ననుసరించుకోవలయును:—

(1) ఆ నూ ఇంటియొక్క కనీసము ధర వేలమునుడు ప్రకటింపబడును.

(2) ప్రతి పాటదారున్ను పాడుటకు ముందు రు. 100-0-0 లు ధరావతు కట్టవలయును.

(3) పాడిన మొత్తములో సగము వేలము అయిన తక్షణము పాటదారు చెల్లించవలయును. మిగత మొత్తము 1945 సం॥ ఫిబ్రవరి నెల 9 వ తారీఖులోగా చెల్లించవలెను. అట్లు చెల్లించని పక్షములో కట్టిన ధరావత్తున్ను సవాలు అర్థ మొత్తమున్ను బ్యాంకు స్వాధీనము చేయబడును.

(4) ఇతర వివరములు కావలయువారు పై బ్యాంకి ఆఫీసులో తెలుసుకోవచ్చును.

(సం) వి. నరసయ్య,
ప్రెసిడెంటు.
(పై వారి ఉత్తరువు మేరకు)

నందలూరు. 30-12-44. | వి, యం: ఇస్మాయిల్, మేనేజరు.

స్మారకార్థము

అనంతపురంజిల్లా పెద్దాపురములో నందివర్తనివాసి శ్రీమాన్ పిల్లంగొండ వెంకటరమయప్పగారు, బల్లారిలో రెండవకుమారుని హృదయవేదన బాగా నిరోధపుచేత, దుఃఖము భరింపలేక, తన గృహమున పరలోకగతులైరి. వీరివయసు 60 యేండ్లు. పుత్రవత్సలులు. పెంబడి పత్రికటమున ప్రపంచంలో వీరొకరు వీరిధార్యము. నడుగుచు బుమారులును తనివర బంధుమిత్ర కోటియు దుఃఖసముద్రమున మునిగియున్నారు.

వారి తెలియ అల్లుడు,

బి. రామశెట్టి,
(గ్రాజుయిటు, సీవాంగ్ అండ్ సంబెలి, బల్లారి)

పరిణామ దీర్ఘదర్శిగల బహుమతులైంది ప్రకటితము.

ఉచితము

1945 డయరీ క్యాలెండరు

మా మెట్రో న్యూగోల్డు ఆభరణాలను ప్రజలలో వ్యాప్తిపరచుటకుగాను, 1945 సం॥ రము డయరీ క్యాలెండరు ఉచితంగా యివ్వటానికి నిశ్చయించినాము. ఆభరణాల కొంటిల్సుకు, డయరీ క్యాలెండర్లకు కోడే వ్రాయుడు.

NEW GOLD SUPPLY CO.
Halka No 22 (A. P.) Amritsar (Pb)

పోలీసు మార్కు డైమండ్ వజ్రము

జన్నిన వజ్రములు

ఉన్నతమైన తయారింపు.

యిన్‌వెండర్స్:
చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి.

కావలెను

కస్తూరి, కుంకుమపువ్వు, యింగువ వగైరాలకు ఆర్డర్లు సంపాదించుటకు ధారాళమైన మరతులమీద మంచి పలుకుబడి, అనుభవముగల యేజంట్లు కావలెను.

వివరములకు:—
THE MITTRA & Co, Ltd.
Amritsar (Punjab.)

సల్ఫర్

టాయిలెట్ సబ్బు

ఔషధీకృతమైన యీ టాయిలెట్ సబ్బును ప్రతిరోజు అందులో ముఖ్యంగా ఎండాకాలంలో వాడుచుండే ఒంటిమీది చెమటపొక్కులు, దద్దుర్లు, కడితరి చర్మవ్యాధులు మటుమాయమగును.

BENGAL CHEMICAL
Calcutta : : Bombay
ఏజంట్లు: ఎన్. జోయిగౌండర్ అండ్ కో,
41 బంబపు వీధి, మదరాసు

బహుమతి రు. 1,000

నిలిచిన ఋతుస్రావము

"మెనో లైన్ పిల్స్" అనేకరోజులు నిలిచియున్న ఋతుస్రావమును బయటికి తక్కువవచ్చు వెల రు 5/4 "మెన్సో లైన్ స్పెషల్" ఋతుస్రావమును పెంచనీ దేకూర్చు శక్తిగలది. వెల రు. 12/4/- "గర్భనిరోధఋతుక్రమ సంపా" 5 సం॥ రాల్కాలిక గర్భనిరోధనకు గ్యారంటీ వెల రు 5/4 నిరంతర గర్భనిరోధనకు రు 10/4/- వివిధకల నుణములేదని నిరూపించువారికి రూ 1,000 బహుమతి. 3 (2-30)

KAVIRAJ L. SINGHA (A.P.M.)
GAWALMANDI, LAHORE.

తెల్లకుష్ఠు, బొల్లి.

ఈమందు కొన్నిరోజులు వాడినచో తెల్లకుష్ఠు, బొల్లి వెంటనే మానును. నందలకొలది హకీములు, డాక్టర్లు, కవిరాజులు ప్రకటన దారులమందులు పనిచేయనియెడల యీమందును వాడి చంటనే స్వస్థత పొందుడు.

ఖరీదు 15 రోజులమందు రు. 2 8.

Vaidyaraj AKHIL KISHORE RAM,
No 34A, P.O. Katrisarai (Gaya).

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"నివలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యింతవెరపిలా, నల్ల, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 నిముషములకు పైగా డాక్టర్లచే వాడబడి సిఫారుచేయబడినది. రంగువేయడం మానివెయ్యండి. నేటినుంచే నివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు గంటి పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, చైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందరు



పత్రికలు సంపాదించుటకు మా ప్రతినిధి, దక్షత సంపదలనుబట్టి అంగీకరించి, గ్రామాలలో నియోగించుకొనుచున్నారు.

విశాఖపట్టణం జిల్లా నేటి ఆహారస్థితి

(మా విశేషరిపోర్టరు ఆయా గ్రామాలు స్వయముగా పరిశీలించి తెలుసుకొన్న విషయాలు)

శ్రీకాకుళము, జనవరి 8: మోపుపల్లి, శ్రీకూర్మం, మక్కువపేట, పర్వతవాని పేట, రాజపేట, అంపోలు, సింగుపురం, భైరి, కరజాడ, నర్సన్నపేట ప్రాంతములలో ఆహార పరిస్థితి యీ మధ్యనే, కరకోత లైనందున కూలీలకు కూలీ, రైతులకు గింజలూ దొరికి ఆహారము లోటు అతగా పాటింపలేదు.

కళింగపట్నం, తిమరపల్లి, గార, పల్లిపేట, మలపేట ప్రాంతములలోని జనులు అనారోగ్యులుగనే యున్నారు. ప్రభుత్వం వారు నియమించిన ప్రత్యేక వైద్యులు ప్రాంతములలో చికిత్స చేయుచున్నారు. వైద్య సహాయము చాలకున్నది. ప్రజలకు రణములు, కురదలు యింకను తగ్గుటలేదు ఇది తిండి సరిగా లేనందువల్లనో ప్రత్యేకమగు క్రిమివల్లనో తెలుసుకొనుటకు శ్రీకాకుళం తుపాను బాధానివారణ కార్యదర్శి ఆనరిశాఖ వర్గ సంఘసేవకులు డాక్టర్ల ద్వారా 100, 120 మందిని పరీక్ష చేయించి భోగట్టాలు తీసుకొని నేడు బయలుదేరిరి.

శ్రీకాకుళం పట్నములో బీదల వసతి గృహము 4 మాసములుగ సాగుచున్నది. ఉదయము 8 గంటలకు 12 గంటలోపువారికి పాలు, 11 గంటకును, సాయంత్రం 5 గంటలకును అందరకు భోజనము పెట్టుచున్నారు. 50 మంది కలరు. వీరిలో 15 మంది ప్రభుత్వపు టాస్పత్రిలో చికిత్సనొందుచున్నారు. చలిబాధానివారణకు బొంబాయి ఆంధ్రనిధి వారిచ్చిన వస్త్రములు లీయబడెను. చాలమంది ఆరోగ్యవంతులైన పిమ్మట భోజనవ, పతిగృహములు విడిచి వృత్తులకు పోవుచున్నారు.

శ్రీ కూర్మంలో ఆంధ్ర సేవా సంఘమువారు సుమారు 40 మందికి ఒక పూట భోజనము పెట్టుచున్నారు.

స్థానికంగా యున్న రూరల్ డిస్పెన్సరీ డాక్టరు వీరిని వారం, వారం పరీక్షించుచున్నారు. వీరందరూ చుట్టుప్రక్కలనున్న పేటలనుంచి ఒకపూట అన్నానికై వచ్చుచున్నారు.

నర్సన్నపేటలో ఉచిత భోజనశాలలో 15, 20 మంది మాత్రమే భుజించుచున్నారు. స్థానికంగా ధార్మికులు, ప్రభుత్వోద్యోగులు యీ శాలను నడుపుచున్నారు.

బిలారులో ఉచిత భోజనశాలను శ్రీ భీమశంకరంగారు నిర్మించారు. కొద్దిమంది యిప్పటికిని, శ్రీభక్తసమాజమువారి యాజమాన్యంక్రింద స్థాపించబడిన సత్రమునకు చేరిరి. ఈ భక్తసమాజమునందు అనాథ బాలబాలికలకు సంరక్షణ చేయుచు తెనుగు, హిందీ, ఆంగ్లవిద్యలను అభ్యసింపజేయుచున్నారు ముఖ్యముగా ఉచితవైద్య సహాయము చక్కగ ఒక్క ఆశ్రమవాసులకేగాక యితరులకును చేయబడుచున్నది.

క్రొత్తచేపుగ్రామస్థులు తమము చేపలవాండ్లే. గ్రామంలో 600యిండ్లలో గాలివానకు 350 వరకూ కూలినవి. గ్రామం యించుమించు నిర్మానుష్యంగా కనిపించుచూ గ్రామంలో ఒక్కొక్క పీఠిలో నివసించుచు ఆక్కడక్కడున్నారు. వీరందరు బర్మాయుద్ధానికి పూర్వం లక్ష్మీతో తులతూగేవారు. 100 కి 80 మంది మగవాండ్రు బర్మా కాందిశీకులై. వీరు చేపలు పట్టుకువచ్చినా ఫలితం లేకున్నది. వీరికి కొంతకాలంవరకూ తూలి కన్పించవలెనన్న నాపడాకు కళింగపట్నం రోడ్డు ఒకటి నిర్మించుట యెంతయు అగత్యము. ఇంతి కాలం వీరందరు 1 రూ॥ 2, 1½ శేర్లు బియ్యం కొనక్కొని కాలక్షేపం చేయుటకు వింత వింత రంగు పెట్టెలు, అద్దములు సిల్కుబట్టలు, పుష్కలంగా, యిత్తడి సామగ్రి అమ్ముకొన్నట్లుగా తెలిసినది.

ఆంధ్రదేశ చారిత్రక మహాసభ

అంధ్రచరిత్ర రచనకు యత్నములు

అనంతపురము, జనవరి 8: ఆంధ్రదేశ చారిత్రక సభను ఈ నేడు అనంతపురం జిల్లాలో జరుపుటకు గుంటూరు సభలో ఆహ్వానించి యుండిరి. అదే విధముగ ఈ నెల 27 వ తేదీన సభ జరుపుటకు కన్వీనరు శ్రీ క. సుబ్బరావుగారు ఆహ్వాన సంఘమును ఏర్పాటు చేయుచున్నారు. జిల్లాబోర్డు అధ్యక్షులు మొదలగువారు ఆహ్వాన సంఘ సభ్యులుగ కోరిరి. ఆ దినమే విజయనగర పూసపాటి కృష్ణరాయల వర్ధంతి యగుట, సమావేశమునకు మరింత ప్రాధాన్యము గల్గును. ఆంధ్రదేశ చరిత్ర రచనకు శాలవలసిన ప్రయత్నములు చేయుట ఈ సమావేశమని తెలియుచున్నది.

గుంటూరు లిటరేచరు కాలేజీ

తేదీ హోపు కళాశాల హాస్టలు కమిటీవారు హాస్టలుకోసం దాదాపు 50 వేల రూపాయలు వసూలుచేసినట్లు తెలుస్తోంది.

కృష్ణాజిల్లా పరిషంట దాగ్గ సభ

గుడివాడ, జనవరి 7: ఈ సభ నిన్న సాయంత్రం ఇచట జరిగింది. శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు అధ్యక్షతవహించిరి. శ్రీ యస్. వి. రంగాగారు ప్రారంభోపన్యాసము చెప్పిరి. ఉభయులకు సభకు ముందు ఊరేగింపిరి. సభాస్థలమునకు ముఖద్వారములు అమర్చిరి. శ్రీయుతులు కొమ్మాలపాటి సత్యనారాయణ, దండు నారాయణరాజు, మజీదుఖాన్ గార్లు పేర్లు ద్వారములకు పెట్టిరి. జిల్లా అన్ని ప్రాంతములనుండియు బందలకొద్దీ రైతు ప్రతినిధులు వచ్చారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు ప్రతినిధులకు స్వాగతము చెప్పెను.

శ్రీ రంగాగారు సభను ప్రారంభించుచు 1921 నుండి కాంగ్రెసు యెట్లు ఏమి చేసినది వివరించి చెప్పారు. యుద్ధంవల్ల రైతుకు కలిగిన ఇబ్బందులూ దేశంలో వచ్చిన కరువూ ముందైనవన్నీ పరిస్తారంగా తెలిపారు. ధాన్యం ధర ఇతర రాష్ట్రములలో కన్న ఇక్కడ తక్కువగా ఉన్నదనియు ఇప్పటి ధర 8-2-8 కనీసం 12 కు ప్రభుత్వంవారు పెంచునట్లు రైతులు ఐకమత్యంతో పాటుబడవలె నని చెప్పిరి. దీనికు వరుకగ ఆదారపదార్థము లిచ్చుటకు ప్రభుత్వమువారు ఏర్పాటు చేయవలెననియు చెప్పిరి.

(అధ్యక్షోపన్యాసము 7 వేదీ పత్రికలో అచ్చుపడినది)

తీర్మానములు

మహాత్ముని నాయకత్వమందును కాంగ్రెసుసంస్థలోను విశ్వాసము వెల్లడించుచు సభవారిచ్చిన తీర్మానించిరి.

1. 164 పౌన్లు ధాన్యం బస్తాకు పురి వద్దనే కనీసం 12 రూ ధర నిర్ణయించవలెను.

2. ధాన్యమిచ్చేది, బియ్యమిచ్చేది రైతు ఇష్టానికి వదలాలి.

3. ప్రభుత్వంవారు సీలుచేసిన దండిగల కాటాలనే మిల్లులవారు వాడునట్లు కట్టుబాట్టు చేయాలి

4. నజరానా పద్ధతి తొలగించాలి.

5. మురుగు పోగొట్టు స్కీము అమలు పరచాలి.

6. రైతులు కూలీలకు కూలీ ధాన్యరూపంగ ఇవ్వాలి.

7 లేమనింగు ప్రాంతములలో వ్యావసాయక పారిశ్రామిక కూలీలకు ఎక్కువ లిత్యాం అవసరమని ప్రభుత్వమువారు గ్రహించి అలా ఇప్పించవలెను.

8. ఈ మధ్య రద్దుచేసిన ఆదినపు శిస్తు వసూలు చేయకుండ ఉత్తరువు చేయవలెను.

9. ఈనాం సవరణ చట్టమును కూడనముగా ఉత్తరువు చేయాలి.

10. బంజర్లు పోరం బోకలు కలుపులు (సహకార) పద్ధతిని వ్యవసాయం చేయుటకు ప్రభుత్వం పీస్లు కల్పించాలి.

11. రైతులకు పని ముట్లు కడపరపడే ఇనుము వగైరా కంట్రోలు ధరలకు ఇప్పించాలి.

చేమరతుగా జాతీయ నాయకులను విడుదలచేయు గోరుచును సభవారు తీర్మానించిరి.

నర్సన్నపేటలో హిందూకోడ్‌పై చర్చ

శ్రీకాకుళం, జనవరి 5: మొన్న నర్సన్నపేటలో హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ వి. వెంకట్రత్నంగారి యధ్యక్షతను "డ్రాఫ్టు హిందూకోడ్" పై చర్చ జరిగెను. శ్రీ చెరుకువాడ నరసింహంగారు బలపరచిరి. శ్రీ దువ్వూరు సుబ్బమ్మగారు వ్యతిరేకించిరి. శ్రీ వాసా సూర్యనారాయణశాస్త్రిగారు కొన్ని సవరణలతో మార్పు అవసరమనిరి.

విజ్ఞానసమితి

జనవరి 4 తేదీ సాయంత్రం శ్రీకాకుళం విజ్ఞాన సమితివారి గూడమాన్యమున ఉపన్యాసములు జరిగెను. ఎ. వి. సుబ్బారావుగారు అధ్యక్షతవహించిరి. శ్రీ కన్నేపల్లి స్వామినారాయణగారు రేడియో నిర్మాణము టెలిఫోనుల నిర్మాణము వాటిపుపయోగములు, ఐ. లక్ష్మీనారాయణగారు ప్రపంచము సౌఖ్య, సక్రమంపలములు అంటుమానవుని స్థానమును గూర్చియు, కె. సీతారామస్వామిగారు సైన్సును మానవుడు సద్వినియోగమునకు మారుగ దుర్వినియోగము చేయుచుండుట యీ ప్రపంచయుద్ధ కాలాబాబులు సాదృశ్యములతో చెప్పిరి యస్. వి. యల్. సాంబశివరావు (కార్యదర్శి) వందనాలతో సభముగిసెను.

గడియారాల వ్యాపారికి రూ 5 వేల జరిమానా

పైనాబజారులోని ఆర్. సి కంపెనీ, (గడియారాల దుకాణం) బ్రిస్టీ రాజగోపాల్ జావేరిగారికి, అధికనిల్వలు, లాభాల చట్టంక్రింద రు 5 వేల జరిమానా, మేనేజరు సీతారాం మరియు ఆరుమాసాల శిక్షను మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు విధించాడు. గడియారాలు దారుణాని లేవని, హెచ్చుధరలకు అమ్ముచున్నాడని అతనిపై నేరం.

తెనాలిలో శిశుసంరక్షణ కేంద్రం

శ్రీమతి లక్ష్మీ భాస్కరరావు నాయుడు ప్రారంభోపన్యాసం

తెనాలి, జనవరి 8: ఆంధ్రస్త్రీలు పలువురు పసిపాపలకు వెన్నెల దర్భంలో వారి బిడ్డా పాపా చాలా కష్టాలు పడుతుండడం చేసు స్వయంగా చూశాను. అట్టి శిశువులకు ఉచితముగా పాలిచ్చి కనిపెట్టి ఉండడం పురపాలక సంఘంవారి కర్తవ్యం. విదేశాలలో ఇట్లాంటి పనులకు చాలా ఏర్పాట్లు ఉన్నాయి. మనంకూడా ఈ పనులకు పూనుకోవాలి"- అని శ్రీమతి లక్ష్మీ భాస్కరరావు నాయుడుగారు ఇక్కడ శిశుసంరక్షణ కేంద్ర నిర్మాణ ప్రారంభోత్సవంలో ప్రసంగించారు. ఆరోగ్య ప్రదర్శనాలకోసం లోగడ ఇక్కడ ఒక ప్రయత్నం జరిగింది. ఆసందర్భంలో ఒక భవనం కొంతవరకు కట్టారట. ఇప్పుడు ఆభవనాన్నే పూర్తిచేసి శిశుసంరక్షణ కేంద్రం ఏర్పరచటానికి నిశ్చయించారు.

భవన నిర్మాణ సంఘాధ్యక్షులు శ్రీ యలవర్తి శ్రీరాములగౌడరి వందనాలతో సభ ముగిసింది. భవన నిర్మాణానికి గాను సుమారు 13 వందల రూపాయల విరాళాలు వచ్చాయి.

అ. భా. వైద్యమహాసభకు ఆంధ్ర ప్రతినిధులు

గుంటూరు, జనవరి 8: కాన్పూరులో జరిగిన అఖిలభారత వైద్యమహాసభకు ఆంధ్రదేశంనుంచి ప్రతినిధులుగా వెళ్ళిన జి. వి. హనుమంతరావుగారు, పరచూరి వీరయ్య చౌదరిగారు మొన్ననే ఇక్కడికి తిరిగివచ్చారు.

డాక్టర్ జి. వి. హనుమంతరావుగారు ఆ మహాసభ సంయుక్త కార్యదర్శిపదవికి ఎన్నిక అయ్యారు.

దేశాయి కుప్పురావుగారి రాక

వద్యాల కాంగ్రెసునాయకులు శ్రీ దేశాయి కుప్పురావుగారు ఈమధ్య ఇక్కడికివచ్చి దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు మొదలైనవారిని కలుసుకొని మాట్లాడి వెళ్లిపోయారు.

కీ॥ శే॥ కూర్మాల వీరాస్వామిగారు

చీరాల, జనవరి 5: ఈ ఊరి సుప్రసిద్ధ వర్తకులును, ఉదార స్వభావులును అగు కూర్మాల వీరాస్వామిగారు వారి 60 వ ఏట చనిపోయిరి. గత మూడు సంవత్సరములనుండి ఉపవాస మొనర్చుచున్నారు. 1922 లో అంధ్రరత్న కీ॥ శే॥ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి అధిపత్యమున మునిసిపాలిటీ రద్దు కావలెనను ఆందోళనలో ఈయనకు విడిచిపెట్టినవారిలో ఒకరు. వారి భార్య, కుమారుడు, మిత్రబృందము వారి మరణమునకు చింతిల్లుచున్నారు.

గ్రామజీవనముమీద ఉపన్యాసము

మహమ్మద్ గౌస్ బేగ్ సాహెబుగారి అధ్యక్షతను సూరంపూడి శ్రీ హనుమంతరావుగారు గ్రామ జీవనము, జీవన సూత్రములు, వాణిజ్య సూత్రములనుగురించి మూడు 20 రోజులు మృదుమధురశైలిలో ప్రజానురంజకముగ ఉపన్యాసము లిచ్చిరి. సభలకు గొప్పమంది వచ్చిరి.

చేనేత పారిశ్రామికసభ

శ్రీకాకుళం, జనవరి 5: జనవరి 7 తేదీని నర్సన్నపేటలో విశాఖజిల్లా చేనేత పారిశ్రామికుల స్థానిక సంఘ సమావేశం శ్రీ పాట్నూరి స్వామిబాబుగారి యధ్యక్షతనజరగెను. గ్రామసంఘములనుండి ఇద్దరును తాలూకా సంఘమునుండి నల్గురు వాలంటరు ప్లాన్ కమిటీ సభ్యులను నిర్ణయించుచు కొర్ల హరికృష్ణ చౌదరి (పాసా) మద్దాచిన్నయ్య (నర్సన్నపేట) బల్ల మృత్యుంజయం, ఏర్ల అప్పారావు (పాలకొండ) కొమ్మన మాకయ్య (కొమరుల) గార్లను సభ్యులుగా చేర్చుకొనుటకు, విజయనగరం టెక్స్‌టైల్ కంట్రోల్ ఆఫీసరుగారు యీ కమిటీవారి యెదల మాకీ భావము వహించుటకు యీ కమిటీవారు గర్వించుచు, జిల్లాలో చేనేతగాండ్రందరకు పరిసమానరీతి విధముగా నూలు సప్లై జరిపించుటకు కమిటీవారి శిపార్సు పొందవలెననియు, చేనేతగాండ్ర యిబ్బందులు, సాధ్యములను, మెయింటెనెన్సులను తయారుచేయుటకు శ్రీయులు కె. బసవరాజు, నల్లా బసవరాజు, కొర్ల హరికృష్ణ చౌదరి, దబ్బి శేషదస్తు మొదలగు ఆరుగురు అడ్‌హాక్ కమిటీగాను జిల్లాలో వివిధ ప్రాంతములలో రాట్నములపై నూలుతీయుట సెంటర్లు నిర్మించవలెననియు, గాంధీమహాత్ముని నాయకత్వము యందు విశ్వాసము పూర్తిగా యున్నవనియు, టెక్కలి తాలూకాలో నూలు, బ్లాక్‌మార్కెటు చేయుటకు గూర్చి రాష్ట్రీయ టెక్స్‌టైయిల్ కమిటీ వారు రికార్డు చేసినమిమ్మట ప్రెసిడెంటు ఎన్నికయ్యరీతిని గ్రామీణ రిపోర్టువదిని అగీకరించిరి.

జస్టిసు కొన్నిలు యెన్నికకు

శ్రీ పి. ఎస్. భాష్యంచెట్టిగారి అభ్యర్థిత్వము.

ఆంధ్ర చేంబర్ ఆఫ్ కామర్సు లిమిటెడ్,
9, ఆర్మీనియన్ వీధి. జి. టి., మదరాసు.

సుప్రసిద్ధ దేశభక్తులును, వాణిజ్యాభివృద్ధికై ఖండాంతర పర్యటనము గావించి కృషియొర్చు వాణిజ్య ప్రముఖులను శ్రీయుత పి. ఎస్. భాష్యం శ్రేష్ఠిగారు స్టేటుకౌన్సిలుకు అభ్యర్థిగా నిలిచినారు. గౌ॥ శ్రీ భాష్యం శ్రేష్ఠిగారి విజయమునకు యీ మహోపకారాన్ని తోడ్పడెదనని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

ఈ తీర్మానము 41 మంది సభ్యులచే సంతకబడెను.

31—12—44 లో, ఏకగ్రీవముగా అంగీకరింపబడినది.

అనరరీ సెక్రటరీ.

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!

మీరుమాత్రం యెందుకు కాగూడదు?

దగ్గు, ఉబ్బసము, క్షయ, కీళ్లవాతంతో బాధపడిన వేనకువేలమంది రోగులు మా అద్భుతమైన టానిక్ సేవలములో వారి మృత్యుముఖమునుండి పట్టించుకొనియున్నారు. కరిం కురంగు లేహ్యం (Black Monkey Extract) పునర్‌యౌవన దాయకమగు గుణముండు ప్రసిద్ధిగాంచిన నల్లకోతియొక్క ముఖ్యగ్రంథులు, ముఖ్యావయవములనుండి శాస్త్రీయముగా తయారుచేయబడినది. ఆలస్యము కాకమునుపే, వ్యాధి ముదురకవచ్చి రోగిని విరాళస్థితికి తీసికొని పోకమునుపే, యీ టానిక్ వాడి తమ్ము తాము కాపాడుకొనుడు.

కే. పి. కుమార కరూప్ ఖరీదు పా॥ 1-కి రు5/-లు. ప్యాకింగ్ పోస్టేజీతోసహా. వి. పి. అర్డర్లు వెంటనే గమనింపబడును. తాజాలు యింగ్లీషులో వ్రాయబడెను.

వైద్యారత్నాకర్.

Bharatha Vaidya Sala, (Regd.)
CHALAKUDY A. O. & P. O. COCHIN STATE.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నోటీసు

ఎం. అండ్ ఎస్ ఎం. రైల్వేతాలూకు యేస్టేషనుల మధ్యకైనను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే స్టేషనులనుండి యితర రైల్వేల స్టేషనులకును, యితర రైల్వేల స్టేషనులనుండి ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేస్టేషనులకును దిగుమతి తెలిపిన సరకుల రవాణాలకు ప్రస్తుతము అమలులోనున్న స్పెషల్ రేట్లు 1945 జనవరి 15-వ తేదీ మొదలు హెచ్చింపబడును.

1. బట్టలు, నూలు, వున్ని, ఆర్టిఫిషియల్ సిల్కు (నెం. 26 యిండియన్ రైల్వే కాన్ఫరన్సు అసోసియేషన్ గుడ్సు టారిఫ్ 3886-వ లోని పేజీలో వివరించిన ప్రకారము.)

2. ముడిప్రత్తి, పూర్తిగా ప్రెస్సింగ్ చేసినది.

దిగుమతి సంతకము చేసినవారినుండి పూర్తి వివరములు తెలిసికొనవచ్చును.

పార్కుటౌన్, మద్రాసు, 30—12—44. | టి. స్టీఫెన్‌సన్, చీఫ్ కమర్షియల్ మేనేజరు.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమవ్వలు, సెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స: కాబలగు ఉచితము, శ. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

..."సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడంవల్ల, సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవారందరికి అవి సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

10 సిగరెట్లు 3½ అణాలు.

WILLS'S
SCISSORS CIGARETTES

S/147

మద్రాస్ అండ్ సదరన్ మహారాటా రైల్వే.

నోటీసు (నెం. 2.)

బెంగాలులో కొన్ని స్టేషనలనుండి మద్రాసుకు, మద్రాసుకుండి బెంగాలులో కొన్ని స్టేషనులకు రవాణాచేయబడు

గోనెలు అనగా గోనెసంచులు, హెస్సియన్ క్లాత్, హెస్సియన్ కాన్వాసు (సాబా, రంగువేయనిది) నార టవ్వయిను.

పాతగోనెలు, తాడుపూసినవి, పూయనివి, దిగుమతిచేయబడిన బట్టలపేళ్లయొక్క లోపలిరాపర్లు.

యీనము లేక ఊక్కు డివిజనులు ఏ అండ్ బి.

వగైరాలకు ప్రస్తుతము అమలులోవున్న స్పెషల్‌రేట్లు 15—1—1945 జనవరినుండి హెచ్చింపబడును. పూర్తి వివరములు దిగుమతి సంతకముచేసినవారికి వ్రాసి తెలిపినవచ్చును.

మద్రాసు, 3—1—1945. | టి. స్టీఫెన్‌సన్, చీఫ్ కమర్షియల్ మేనేజరు.

'నాసిరకం' రేషను బియ్యం

వివిధ ప్రాంతాలలో ప్రజల ఆందోళన

బెజవాడ, జనవరి 5: బెజవాడలోగల రేషనింగు డిపోలలో ఇప్పటికి రెండు వారములకండి మంచిరకం బియ్యము వచ్చుటలేదు. ఈ విషయమును గురించి జిల్లాకలెక్టరుగారికి ప్రజలూ రేషను డిపోల వారూ వెళ్లి చెప్పుకొనగా ఆ సమయంలో అచ్చటవున్న గ్రేయిను పర్చేసింగు ఆఫీసరను అడుగగా అవి తిరిగి తీసుకుని బాగు చేసి పంపెదననియు లేని ఎడల వేరే ఇచ్చెదమనియు చెప్పిరి

అట్లు చెప్పి ఇప్పటికి రెండువారములయినది గాని ఇంతవరకు ఏమీ జరుగలేదు

ముతక బియ్యం

వుచ్చినజొన్నలు

కర్నూలు, జనవరి 8. ఈ పట్టణములో రెండు నెలలనుంచి యిస్తూవున్న జొన్నలు ఏమీ బాగాలేవు అవి ఉత్తర హిందూస్థానములో కాటాఅనే సంస్థానము నుంచి దిగుమతి అయినవట. ఆ జొన్నలు ఇంకా నెయ్యిబస్తాలు ఉన్నవట. ఈ జిల్లాలో జొన్నపంట యీ సంవత్సరము బాగాఉంది. అందువల్ల ముందుగ మంచి జొన్నలు దొరుకుతవని తెలుస్తూఉంది.

రావుబహదూర్ బి. పి. శేషారెడ్డిగారు కర్నూల్ హోల్ సేల్ కో ఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షులు, రాష్ట్రీయ ఆహార కమిటీ సభ్యులు, కర్నూలుజిల్లాకు బియ్యము దిగుమతిచేసే అధికారము పొందిన వారు. ప్రస్తుతము కర్నూలు జిల్లాకు సరఫరా అవుతూఉన్న బియ్యముగురించి ఈ విధముగా చెప్పినారు.

కర్నూలులో రేషనింగ్ కార్డు ఉన్నవారికి కిందటి ఇరవైరోజులకు చీటీ ఇస్తూ ఉన్న బియ్యము చాలా ముతకగా (లావుగా)ఉన్నవి. కోరలు అయిపోయి నూర్చిన వెంటనే ధాన్యాన్ని ఫ్యాక్టరీలో మరపట్టించినవి అయినందువల్ల ఈవిధముగా ఉన్నవి. ఈ బియ్యమువల్ల కడుపునొప్పి మొదలయిన బాధలు రావడములో ఆశ్చర్యము ఏమీలేదు. కొత్తగడ్డను కొద్దిరోజులపాటు ఎండపెట్టి మరపట్టినచో బాగు పడగలదు.

స్టాట్యుటరీ రేషనింగు

ఉత్తర విశాఖలో కొన్నిగ్రామములకు అర్బన్ యేరియాలలోనూ రూరల్ యేరియాలలో ఉన్న ప్రభుత్వసిబ్బందికి యిచ్చువిధముగ పెద్దలకు ½ శేరు పిల్లలకు పావుశేరు బియ్యమును యిచ్చుటకు జనవరి 1 వ తేదీనుండి ఆరంభించినారు.

జమ్మలమడుగులో జొన్నలు

జమ్మలమడుగు, జనవరి 8: ఇక్కడ బియ్యము జొన్నలు మొదలయిన ఆహారపదార్థాలు అమ్మడానికి లైసెన్సు పొందిన డీలర్లదగ్గర హైదరాబాదునుంచి దిగుమతిచేసిన జొన్నల స్టాసఉంది. ఆ సరుకువచ్చి ఒక సవత్సరము అయింది. అందువల్ల ఆ జొన్నలు పుచ్చిపోయినవి. వాటిని కొనుక్కోడానికి ప్రజలు ఒప్పుకోడములేదు ఆ సరకును విడులచేయడానికి కాబోలు, బియ్యము రేషనులో 1/8 జొన్నలు కొనవలసిందని అధికారులు ఉత్తరువులు చేసినారు. కాబట్టి ఆ జొన్నలు కూడా కొనవలసిందని వర్తకులు తొందర చేస్తున్నారు. జొన్నలు కొనకపోయేట్లయితే బియ్యము ఇయ్యరు. లయిసెన్సుడీలర్లు కాని వర్తకులను కూడా ఈ జొన్నలుకొని అమ్మవలసింది అని ఉద్యోగస్తులు నిర్బంధ పెడుతున్నట్లు తెలుస్తున్నది.

రైతులవద్ద మంచిజొన్నలు నాలుగున్నర మొదలు అయిదుపళ్లు వరకున్నూ దొరుకుతవి. ఈ పుచ్చిపోయినవి రూపాయికి మూడుం ముక్కాలు పడిమాత్రమే అమ్ముతున్నారు. రైతులు 20 మణుగుల వరకున్నూ అమ్మవచ్చును అని, అట్లా రయితులు విక్రయించే సరుకును ఎవరయినా కొనుక్కోవచ్చును అని గ్రెయిన్ కంట్రోల్ ఆర్డరువల్ల తెలుస్తూఉంది. కాని ధాన్యము అమ్మగూడదేమోనని చుట్టుప్రక్కల గ్రామాల రైతులు భయపడుతున్నారు.

ముద్దనూరు కొండాపురం పులివెందుల మొదలయిన ప్రదేశాలలోకూడా ఈ స్థితి గతులతోనే ప్రజలు బాధపడుతున్నారని తెలియవస్తూఉంది.

సిరసనాయిల్ రేషనింగ్

జమ్మలమడుగులో కిరసనాయిల్ రేషనింగ్ ఉంది. పరిసరములోఉన్న మోరగుడి, వేపరాల మొదలయిన గ్రామాల వారికిన్నీ నెల 1-కి పాతిక సీసా చొప్పున యిక్కడనుంచి సరఫరా కావలెనని ఏర్పాటు అయింది యీ ఏర్పాటు సక్రమముగా లేదనిన్నీ, గ్రామములలో అన్ని కుటుంబాల వారికిన్నీ పాతిక సీసా కిరసనాయిలున్నూ దొరకడము లేదనిన్నీ కాబట్టి ఆయా గ్రామాలకు ప్రత్యేకముగా కిరసనాయిల్ సరఫరా చేయించవలసిందిగా ఆయా గ్రామాలవారు ప్రభుత్వారికి అర్జీపెట్టుకొన్నారు కాని ప్రయోజనము లేకపోయింది.

అనంతపూరులో అవస్థలు

అనంతపురం, జనవరి 8: ఇక్కడ కిరసనాయిల్ ప్రజలందరికీ సరిసమానముగా అందడము కోసము రేషన్ పద్ధతి ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి కార్డులను ఇచ్చారు డిపోబాబు ఆఖరులో ఆ కార్డులకు కాలదోషమువచ్చింది. కొత్త కార్డులను పొందవలసి ఉంది. అయితే ఆ కార్డులు ఎక్కడ ఎట్లా దొరుకుతవో ప్రజకు సరిగా తెలియలేదు. ప్రజలిలో కార్డు 1 కి రెండు అణాలు చెల్లించి ఆ కార్డుల బ్రతికించుకోవలెను కూలీపని చేసుకొనే నిరక్షరులకు ఇందువల్ల చాలా బాధ అయింది. ప్రతిరోజూ ప్రజా పద్ద జనులు తండోపతండములుగా చేరుతున్నారు. అధికారుల విసుగుకు గురి అవుతున్నారు.

బియ్యము కార్డుపద్ధతి పెట్టి ఉన్నా, లేక వర్తకులకే కార్డులు యివ్వవలసిన పద్ధతి పెట్టినా ఈ చిక్కు ఉండేదికాదని ప్రజాభిప్రాయము.

కర్నూలు రేషనింగు

గుంటూరు, జనవరి 8: గుంటూరులో వంట చెరుకు రేషనింగ్ ఈనెల 10 వ తేదీ నుంచి పెడుతారని అధికారుల ప్రకటనవల్ల తెలుస్తూ ఉంది. ఇందుకు రేషనింగ్ కార్డులు తయారు అవుతూ ఉన్నవి.

వినయాశ్రమ హార్వెస్టు కోత్సవం

నిడుబ్రోలు, జనవరి 7: వినయాశ్రమం 11 వ వార్షికోత్సవం రేపు 13 వ తేదీన జరుగుతుంది రేపల్లె తాలూకా కోనేటి పురంలో 14 వ తేదీన శ్రీ కస్తూరి దేవి విద్యాసంస్థకు ప్రారంభోత్సవం జరుగుతుంది. (స్వ వి.)

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 10:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం షెషిఎవస్సు డిపో ఆఫీసువెల 64-4-0 65-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి వెక్కు రకం 170-0-0 ఎక్సుపెల్లర్ (సీల్సు బాక్సు తో వడా) 178-0-0 పెంకాయ నూనె 38 పౌనుగల డబ్బా 1-కి స్టాకులేదు. కొబ్బరి కాయలు (ఏలోనరకం) 1100-కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: అనుదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీసు కాండి 500 పౌనులగంది 202-0-0. పత్తెర: కాయాడు 51-0-9 51-11-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (ఎల్లరకర) 50-10-0 పెట్టా బంగారు తులం 74-12-0. సీమవెండి తులము 100-కి (రెడి) 130 8-0 తులం వెండి 1-కి 1-5-6. పేల్సుటాక్సు ప్రత్యేకం.

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-0-3. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-8-6. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 26-7-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 13-1-3. 40 నెం. కామధేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కాతారి మొదటిరకం (5 పౌ) 19-8-6. 60 నెం. కాట్సిన్ (5 పౌ) 19-8-6. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 26-7-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 35-1-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, జనవరి 9.

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను. నిన్నటి ధర నేటి ధర

హాజరు	25½	25½
వాయిదా	25½	25½

బంగారు

సున్నితమైన బంగారుపట్టీలు ఔన్సు 1-కి

హాజరు	పౌ. 8-8-0	పౌ 8-8-0

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జనవరి 9

	నిన్నటిధర	నేటి ధర
వేరుసెనగలు కొకామాండల్ పప్పు – ఇండియా		
తూర్పుకోస్తా నరుకు టన్ను 1 కి నాడుం	పౌ. 31-0-0	పౌ. 31-0-0
రిటో పశ్చిమకోస్తా నరుకు టన్ను 1 కి నాడుకం	పౌ. 31-0-0	పౌ. 31-0-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జనవరి 9:

న్యూయార్కు దూది: జనవరి 21 94/21.94 మార్చి 22 09/22 09 మే 22 01/22.03 జూలై 21 75/21.73 అక్టోబరు 20 91/20.93 డిసెంబరు 20.85/20.85 జనవరి 20 79/20.79 మార్చి 20.68/20.73 మే 20.63/20.68.

మిడ్లింగ్ హాజరు	22.41
మార్చి (గరిష్టధర)	22 25
(కనిష్టధర)	22 08

మార్చి వాయిదా ధరలు

నేటప్రారంభం వెం	22.93
నిన్న ..	22.19
నేటి ముగింపు వెం	22 09
నిన్న ..	22 23

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T., Madras.

బెజవాడ వార్తలు

రామమోహన లైబ్రరీయందు డాక్టరు ఘటసాల శీతారామ శర్మగారి అధ్యక్షతను 5 వ తేదీ జరిగిన బహిరంగ సభయందు శ్రీ॥ శే॥ రాయప్రోలు శీతారామశాస్త్రి యల్. యం. యస్. గారి అకాలమరణమునకు విచారము తెలుపుచూ వారి ఆత్మకు శాంతి కలుగవలెనని ప్రార్థించుచూ వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేయ తీర్మానించిరి.

ఎడ్యుకేషనలు డైరక్టరు స్టాటాంగారు మునిసిపల్ హైస్కూల్ మాజీ హెడ్ మాష్టరు అత్తిలి గురుమూర్తి పంతులుగార్ల మరణమునకుగాను 5 వ తేదీన మునిసిపల్ హైస్కూలు మూసివేయబడెను సాయంత్రం హైస్కూల్ టీచర్ల సంఘమువారి సమావేశము దుఃఖపూర్వకముగా వారి మరణమునకు విచారము వెల్లడించుచూ తీర్మానించిరి.

రామమోహన లయిబ్రరీయందు ఆంధ్ర గాన సభవారు త్యాగరాజఆరాధన మహోత్సవములు జరిపిరి.

బెజవాడ సబుకలెక్టరు బార్సనుగారి ట్రాన్సుఫరు సందర్భమున రావుసాహెబు గోపు శ్రీరామచంద్రరావు శ్రేష్ఠిగారు అల్పాహారవిందు గావించిరి. ఆ సందర్భమున పోలవరపు రామచంద్రరావు బి. ఎ. బి యల్. గారు ఫ్లూటు వాయిద్యము గావించిరి.

వివేకానందజయంతి

బెజవాడ రామమోహన లైబ్రరీయందు ఈనెల 5 వ తేదీ శ్రీ వివేకానందస్వాములవారి 83 వ జన్మదినోత్సవము, శ్రీ చిరతానందస్వామివారి అధ్యక్షతను జరిగెను. అందు కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు చుండూరు వెంకటరెడ్డిగారు మొదలగువారు పుపన్యసించిరి.

ఆటవిక పంచాయతీల రద్దు అన్యాయము

ఆచార్యరంగా ప్రకటన

నెల్లూరు, జనవరి 7: ఆచార్య యన్. జి. రంగా ఈ విధముగా ప్రకటనచేసినారు. "మద్రాసు ప్రభుత్వమువారు ఆటవిక పంచాయతీలను రద్దుచేయడము వెనుకంజ వేయుటమే. మహానుభావులు ప్రజానాయకులు కీ॥శ॥ పిల్ల నుని స్వామినాయుడుగారలు నిరంతరాందోళనచేసి అడవులలో సి.డి. తరగతుల వాడవులకు ప్రజోపయోగార్థము ప్రజాపాలన పద్ధతులతో పంచాయతీలను గవర్నమెంటువారిచేత ఏర్పాటు చేయించినారు. ఒకప్పుడు ఇట్లాంటి పంచాయతీలు పన్నెండు వందలు ఉండేవి. కొన్ని పంచాయతీల నిర్వహణములో లోపాలు కొన్ని వచ్చినమాట నిజమే అందుకోసము వాటిని సంపూర్ణముగా రద్దు చేసివేసి ఫారెస్టు డిపార్టుమెంటువారి యూనియన్ల చేతులలో పెట్టడము యోగ్యమయిన పనికాదు. సవరించి వాటిని చక్కచేయవలెను. ప్రభుత్వమువారు యీ విషయాన్ని తిరిగి ఆలోచించి ఆ నిర్వాహకులను లోపాలు చేసినందుకు ప్రాసిక్యూట్ చేసి శిక్షించవలెను. ప్రభుత్వమువారు యీవిషయాన్ని తిరిగి ఆలోచిస్తారని నేను విశ్వసిస్తున్నాను. ఫారెస్టు పంచాయితీలోర్డులలో అవసరమయిన మార్పులను చేస్తారని అనుకొంటున్నాను.

ప్రెంచి యానాం

జనవరి 7: శ్రీ ఆంధ్ర యువజనమండలి వారు శ్రీ వంటెత్తు రెడ్డినాయుడుగారి అధ్యక్షతను చిన్న సాయంకాలం సమావేశమై శ్రీ॥ శే॥ నారాయణదాసుగారి మరణానికి సంతాపం తెలుపుతూ సానుభూతి తీర్మానం పంపారు.

శ్రీయుతులు బొజ్జవరపు వీరన్న చౌదరి గిరి లక్ష్మీనారాయణరావు చక్రవర్తుల సుబ్బారాయుడుశాస్త్రిగార్లు అష్టావధాని హరికథాపితామహులు గూర్చి ఉపన్యసించారు. శ్రీ జన్నాది సూర్యనారాయణగారు తోలుతో ఫిడేల్ వాయించారు.

సంక్రాంతి ప్రదర్శనము

KARDAR PRODUCTIONS

కర్దార్సు సంగీత హాస్యచిత్రం

సంజోగ్

(హిందీ)

హాస్యచక్రవర్తియైన

చార్లీ, మరియు మిస్ మెహతాబ్, వస్తి, ఉల్లాస్

మొదలైన తదితర నటీనట వర్గము పాల్గొన్న చిత్రము.

నేటినుండి

బెజవాడ ... ... సరస్వతీ పిక్చర్ ప్యాలెస్

దిగువ కేంద్రములలో విడుదలకై నిరీక్షింపుడు

రాయల్ పిక్చర్ ప్యాలెస్ ... ... బల్లారి

వెల్లింగ్టన్ ... ... మద్రాసు

సరస్వతి ... ... గుంటూరు

డిస్ట్రిబ్యూటర్లు:

కపూర్ చంద్ అండ్ కో,

బెంగుళూరు సిటీ.

(ఈ ప్రాస్పెక్టస్‌యొక్క ఒక ప్రతిజునాగాడ్ స్టేట్, జాయింట్‌స్టాక్ కంపెనీల రిజిస్ట్రారువద్ద దాఖలు చేయబడినది. అట్లు దాఖలుచేసిన ఒక ప్రతి బొంబాయి, జాయింట్‌స్టాక్ కంపెనీల రిజిస్ట్రారుగారికి డెలివరీ చేయబడినది)

(భారతదేశ రక్షణచట్టము రూలు 94-ఏ. క్రింద, యిందు జారీచేయబడు షేర్లకు సెంట్రల్ గవర్నమెంటువారి అంగీకారము పొందడమైనది. అనుమతియొసంగుటలో, ఏ స్కీముయొక్క ఆర్థిక సౌష్ఠవముగాని, యిందులోని స్టేటుమెంట్లయొక్కగాని, వెల్లడించిన వుద్దేశ్యములయొక్కగాని యథార్థతను గురించి గాని యిండియా గవర్నమెంటువారు యెట్టి బాధ్యత వహించుటలేదని స్పష్టముగా తెలిసికొనవలసియున్నది.)

ది కతియవార్ యిండస్ట్రీస్, లిమిటెడ్.

హిజ్ హైనెస్ మేజర్ నవాబ్ సర్ మహబత్ఖాంజీబాబీ బహదూర్ జి. సి. ఐ. ఇ, కే. సి. ఎస్. ఐ., నవాబ్ సాహెబ్ ఆఫ్ జునాగాడ్‌గారి ఆదరణక్రింద.

అధికారముపొందిన మూలధనము:
రు 1,00,00,000/-(ఒకకోటి రూపాయలు)

విభజనము

ఆదాయపుపన్ను లేకుండ 5% డివిడెండుగల షేరు 1-కి రు 100/-ల చొ॥న 30,000 క్యుములేటివు ప్రిఫరన్సు షేర్లు.
షేరు 1-కి రు 50/-ల చొ॥న 1,36,000 ఆర్డినరీ షేర్లు.
షేరు 1-కి రు 5/-ల చొ॥న 40,000 డిఫర్డు షేర్లు.

ప్రస్తుతము జారీచేయునది:
ఆదాయపు పన్ను లేకుండ 5% డివిడెండు గల షేరు 1-కి రు 100/-లు చొ॥న 14,000 క్యుములేటివు ప్రిఫరన్సు షేర్లు.
షేరు 1 కి రు 50/- ల చొ॥న 68,000 ఆర్డినరీ షేర్లు
షేరు 1 కి రు 5/- ల చొ॥న 40,000 డిఫర్డు షేర్లు
సదరు షేర్లధనము దిగువ విధముగా చెల్లింపబడవలెను
1. ప్రిఫరన్సు షేర్లు: దరఖాస్తుతో షేరు 1 కి రు 25/-లు
అలాటుమెంటు తరువాత షేరు 1కి రు 25/-లు.
2. ఆర్డినరీ షేర్లు: దరఖాస్తుతో షేరు 1 కి రు 15/- లు
అలాటుమెంటు తరువాత షేరు 1కి రు 10/-లు.
3. డిఫర్డు షేర్లు: దరఖాస్తుతో షేరు 1 కి రు 5/- లు వంతున పూర్తి సొమ్ము చెల్లించవలెను.

హిజ్ హైనస్‌ది నవాబ్ సాహెబ్ ఆఫ్ జునాగాడ్ గవర్నమెంటువారు రు 2,50,000 ల ఖరీదుగల షేర్లను కొనుటకు దయాపూర్వముగా అంగీకరించియున్నారు.

డైరెక్టర్లకు, వారి స్నేహితులకు అలాటు చేసినది .... రు. 9,15,000
చందాలకుగాను ప్రజల కమ్ముచూపునది 38,35,000

ప్రస్తుతపు యిస్యూ బొంబాయి మెసర్సు దిలావర్ సిండికేట్ లిమిటెడ్; మెసర్సు హాతిసింగ్ జేతాబాయ్; బొంబాయి, మెసర్సు మోతీలాల్ బావాలాల్; కలకత్తా, మెసర్సు మోహన్‌లాల్ రమనిక్‌లాల్; కలకత్తా, మెసర్సు అబ్దుల్లా గంజ్జి అండ్ సన్సు; కలకత్తా, వి. హెచ్. ఏ. గనిగార్లచే అండర్‌రైట్ చేయబడినది.

పరిపాలకవర్గము

(1) సేత్ అహ్మద్ యిబ్రాహిం బవాని (చేర్మన్)
చేర్మన్, అహ్మద్ వాయ్‌లిక్ హోజైరీ వర్క్సు బర్మా లిమిటెడ్. గవర్నింగు డైరెక్టర్, అహ్మద్ బ్రదర్సు లిమిటెడ్, బవానీ హోజైరీ వర్క్సు లిమిటెడ్ బవాని ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్, డైరెక్టర్. యిబ్రాహిమియా కంపెనీ లిమిటెడ్. యిబ్రాహిం కర్లీ మహమ్మద్ యిక్ పెట్టుమెంటు కంపెనీ లిమిటెడ్. మేనేజింగు పార్టనర్, అహ్మద్ యిబ్రాహిం బ్రదర్సు, మర్చంటు, మాన్యుఫాక్చరర్, ల్యాండు లార్డు, 88, చక్లాపీథి, బొంబాయి.

(2) ఖాన్ బహదూర్ అబ్దుల్ ఖాదర్ మహమ్మద్ హుసేన్
(యెక్సు - అసిషియో) దివాన్, జునాగాడ్ స్టేట్, జునాగాడ్.

(3) సేత్ హాజీ హబీబ్ హాజీ పీర్ మహమ్మద్,
ల్యాండు లార్డు, మర్చంటు, బంట్వా.

(4) సేత్ అబ్దుల్ వాహిద్ ఆదంజి
డైరెక్టరు, ఆదంజీ హాజీ దావూద్ అండ్ కో లిమిటెడ్, ఆదంజీ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్, మైసూరా మైనింగు అండ్ డెవలప్‌మెంట్ లిమిటెడ్. హిందూస్థాన్ మర్కంటైల్ బ్యాంకు లిమిటెడ్, ఆదంజీ జూట్‌మిల్సు లిమిటెడ్. మర్చంట, నెం. 5 డల్‌హౌసీ స్క్వేర్, స్ట్రీ ఫెక్‌హౌస్, కలకత్తా.

(5) ఖాన్ బహదూర్ ఫెయిజ్ మహమ్మద్ ఖాన్,
బి. ఏ., బార్-ఎట్-లా, మెంబర్, లెజిస్లేటివు అసెంబ్లీ (బొంబాయి) మెంబర్, రీజియనల్ ట్రాన్సుపోర్టు బోర్డు (అహమ్మదాబాద్) డైరెక్టరు, దిలావార్ సిండికేట్ లిమిటెడ్, జునాగాడ్.

(6) యిస్మాయిల్ హాజీ మహమ్మద్ అబ్రహానిగార,
బి. ఏ స్పెషల్ డైరెక్టరు, జునాగాడ్.

(7) సేత్ హాజీ మహమ్మద్ హాబిబ్ హాజి అబ్దుల్ ఖాదర్ వలీల్లా,
ల్యాండ్ లార్డు, మర్చంటు, పంచ్‌పట్టి, అహమ్మదాబాద్.

(8) సేత్ అహమ్మద్ హాజీ నూర్ మహమ్మద్ హాజీ జఖ్ మహమ్మద్ అబ్దుల్ లతిఫ్, మర్చంటు, 299 అబ్దుల్ రహూఫ్ వీధి, బొంబాయి 3.

(9) సేత్ కాశిం హాజి తాయేబ్,
మేనేజింగు డైరెక్టరు, కాసిం హాజి తాయేబ్ అండ్ కో లిమిటెడ్, కాలాబజార్, కరీంజీ బిల్డింగు, బొంబాయి 9.

(10) సేత్ హాజీ జుసాబ్ హాజీ హసం మక్‌లై,
మర్చంటు, వేరావల్.

(11) సేత్ హాజి అబ్దుల్ సత్తార్ సాలెమహమ్మద్ దెడ్డీ,
మర్చంటు, కుటియానా.

(12) ముస్సా వుమార్ డర్బాన్‌గారు,
డైరెక్టరు, దిలావర్ సిండికేట్ లిమిటెడ్, జునాగాడ్.

మేనేజింగు యేజంట్లు

దిలావర్ సిండికేట్ లిమిటెడ్, జునాగాడ్.

బ్యాంకర్లు

ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. జంజీర బ్యాంక్ లిమిటెడ్. హబిబ్ బ్యాంకు లిమిటెడ్. మరియు వాటి బ్రాంచీలు.

సొలిసిటర్లు

మెసర్సు బాయ్‌శంకర్‌కంగా అండ్ గిర్ధర్‌లాల్, బొంబాయి.

ఆడిటర్లు

మెసర్సు ఎన్. ఎం. రాయిజీ అండ్ కో., బొంబాయి.
మెసర్సు అహమ్మద్ బి. ఖాన్ అండ్ కో., బొంబాయి,

రిజిస్టర్డు ఆఫీసు

జునాగాడ్ (కతియవార్).

కతియవారులో పరిశ్రమలను స్థాపించి అభివృద్ధిపరచుటకు, అందులో ముఖ్యముగా పుప్పు, దానికి సంబంధించిన రసాయనములు, కమ్మరసామానులు, కోస్టిక్, కాగితం మొదలైన వాటి తరి శేషములను అభివృద్ధిపరచు వుద్దేశ్యంతో, మెమోరాండములో వివరించిన ఉద్యమములకు యీ కంపెనీ యేర్పాటు చేయబడినది.

"నవాబ్ సిదీ మహమ్మద్ ఖాన్ సాల్టు వర్క్సు" అను పేరుతో పనిచేయుచున్న కంపెనీని దిలావర్ సిండికేట్ లిమిటెడ్‌వారు తుంకీ తీసికొనడమైనది ఈ సాల్టు వర్క్సు, ప్రారంభించిన యీ మొదటి సంవత్సరములోనే షుమారు 20,000 టన్నుల పుప్పు తయారు కాగలదని వూహింపబడినది. పారిశ్రామిక కృషికిగాను కంపెనీవారికి జునాగాడ్, జంజీర ప్రభుత్వములు ధారాళమైన సౌకర్యము లొసంగియున్నారు. కమ్మరసామానులు, కింగాణి సామానులు తయారు చేయుటకుగాను మేనేజింగు యేజంట్లు అయిన దిలావర్ సిండికేట్ లిమిటెడ్ వారికి పూర్తిగా ఒకకర్మాగారము కలదు. అందులో పవర్ ప్లాంటు గూడ వున్నది. ఈ ప్లాంటు కర్మాగారాలను కంపెనీవారు తీసికొనదలచి యున్నారు. కొద్ది కాలములోనే కమ్మరసామానులు తయారు చేయ ప్రారంభింపవలెనని వుద్దేశించియున్నారు.

పైన తెలిపిన వుద్దేశ్యములకుగాను అవసరమైన ప్రారంభపరిశోధనలు, సర్వే, నివేదికలు మంచి టెక్నికల్ అధ్యయిజర్ల చేతను, నిపుణుల చేతను తయారుచేయబడియున్నవి. వారి సర్వీసులను కంపెనీవారు పొందగలిగియున్నారు. పై పరిశ్రమలకు కావలసిన ముఖ్యమైన ముడిపదార్థములు స్థానికముగా చౌకధరలలో పుష్కలముగా లభించును.

సాల్టువర్క్సుకు తప్ప, పై పరిశ్రమలకు పోర్టువద్ద సెలెక్టుచేసినస్థలము మెయిన్ రైల్వేలైనుమీద వున్నది. వేరావల్ పోర్టుకు 10 మైళ్లదూరములో వున్నది. కుంలీ పుష్కలముగాను, చౌకగానులభించును. శీతోష్ణ పరిస్థితి కూడ సమముగాను, ఆరోగ్యదాయకముగాను వుండును. జునాగాడ్ సంస్థానపు అరణ్యములనుండి కట్టె, బొగ్గు వగయిరాలు కావలసినంత దొరకును.

సాల్టువర్క్సుకు సెలెక్టుచేసిన స్థలము జఫ్రాబాద్ యేరువద్ద వున్నది. కతియవారుకు దక్షిణతీరమున మంచి పోర్టు వున్నది.

కొబట్టి కంపెనీ భవిష్యత్తు గొప్ప ఆశాజనకముగా వున్నది. ప్రారంభించిన కొద్ది కాలములోనే గొప్ప అభివృద్ధి చేకూరగలదని ఆశింపవచ్చును. వివిధరకముల వాటాదారులకు తృప్తికరమైన డివిడెండు పంచిపెట్టగల్గునని తలంపబడుచున్నది.

కంపెనివారు బ్రిటిష్‌యిండియాలో ఎచటగూడ వ్యాపారస్థలము నెలకొల్పలేదు.

ప్రతి రెండు ప్రిఫరెన్సు లేదా ప్రతి రెండు ఆర్డినరీషేర్లకు ఒక డిఫర్డుషేరు చొప్పున డిఫర్డుషేర్లు అలాటు చేయబడును.

చందాలజాబితా 10-1-45 తేదీ తెరువబడి 22 1-45 తేదీ ముగింపబడును.

షేరు దరఖాస్తుఫారములు, ప్రాస్పెక్టసు, పైబ్యాంకులు వారి బ్రాంచీలలోను, దిగువ తెలిపిన వారివద్దను దొరకును.

1. దిలావర్ సిండికేట్ లిమిటెడ్, జునాగాడ్ (కతియవార్).
2. మెసర్సు హాతిసింగ్ జేతాబాయ్, షేర్‌బజార్, ఆపాలోవీథి, బొంబాయి.
3. మెసర్సు మోతీలాల్ బావాలాల్, ఆగాఖాన్ బిల్డింగు, దలాల్ స్ట్రీట్, బొంబాయి.
4. మెసర్సు మోహన్‌లాల్ రమనిక్‌లాల్, 9 రాయల్ యెక్సుచేంజ్‌ప్లేస్, కలకత్తా.
5. మెసర్సు అబ్దుల్లాగంజ్జి & సన్సు, 7 లైన్సు రేంజి, కలకత్తా.
6. వి. హెచ్. ఏ. గనిగారు, 7 లైన్సు రేంజి, కలకత్తా.
7. మెసర్సు అహమద్ యిబ్రాహిం బ్రదర్సు, 88 చక్లాపీథి, బొంబాయి. మరియు 17 జకరయవీథి, కలకత్తా.